23. సూరహ్ అల్-ము'మినూన్

سُورَةُ المُؤْمِنُونَ

ఈ సూరహ్ అంతిమ మక్కా కాలంలో అవతరింపజేయబడిందని చాలామంది వ్యాఖ్యాతల అభిప్రాయం. ఇందులో **118** ఆయతులు ఉన్నాయి. ఈ సూరహ్ సత్యధర్మాన్ని ఏకైక ఆరాధ్యుణ్ణి గురించి వ్యాఖ్యానిస్తుంది. మానవజాతి ఒకే ఒక సంఘం. (**21:92-93**) దీనిపేరు మొదటి ఆయత్ నుండి తీసుకోబడింది.

بِسْمِ اللهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

అనంత కరుణామయుడు అపార కరుణాప్రదాత అయిన అల్లాహ్ పేరుతో

قَدْ اَفْلَحَ الْمُؤْمِنُوْنَ ۝١

1. [(*)] వాస్తవానికి విశ్వాసులు సాఫల్యం పొందుతారు;

الَّذِيْنَ هُمْ فِيْ صَلَاتِهِمْ خٰشِعُوْنَ ۝٢

2. వారే! ఎవరైతే తమ నమా'జ్‌లో వినమ్రతను పాటిస్తారో;

وَالَّذِيْنَ هُمْ عَنِ اللَّغْوِ مُعْرِضُوْنَ ۝٣

3. మరియు ఎవరైతే వ్యర్థమైన మాటల నుండి దూరంగా ఉంటారో;

وَالَّذِيْنَ هُمْ لِلزَّكٰوةِ فٰعِلُوْنَ ۝٤

4. మరియు ఎవరైతే విధిదానం ('జకాత్) సక్రమంగా చెల్లిస్తారో;

وَالَّذِيْنَ هُمْ لِفُرُوْجِهِمْ حٰفِظُوْنَ ۝٥

5. మరియు ఎవరైతే తమ మర్మాంగాలను కాపాడుకుంటారో

اِلَّا عَلٰٓى اَزْوَاجِهِمْ اَوْ مَا مَلَكَتْ اَيْمَانُهُمْ فَاِنَّهُمْ غَيْرُ مَلُوْمِيْنَ ۝٦

6. తమ భార్యలతో (అ'జ్వాజ్‌లతో) లేక తమ అధీనంలో (కుడిచేతిలో) ఉన్న బానిసస్త్రీలతో తప్ప![1] అలాంటప్పుడు నిశ్చయంగా, వారు నిందార్హులు కారు.

فَمَنِ ابْتَغٰى وَرَآءَ ذٰلِكَ فَاُولٰٓئِكَ هُمُ الْعٰدُوْنَ ۝٧

7. కాని ఎవరైతే, దీనిని మించి కోరుతారో! అలాంటి వారే వాస్తవంగా హద్దులను అతిక్రమించిన వారు.

---

1. ఈ కాలంలో వాస్తవమైన బానిసలు (అంటే యుద్ధంలో పట్టుబడటంవల్ల బానిసలైన వారు) లేరు. ఎందుకంటే ఒక ముస్లింకు మానవులను బానిసలుగా కొనటం, అమ్మటం నిషిద్ధం చేయబడింది. కేవలం ధర్మయుద్ధంలో చేజిక్కిన ఖైదీలే బానిసలు. వారు ఇస్లాం స్వీకరిస్తే వారికి స్వాతంత్ర్యం ఇవ్వాలి. బానిస స్త్రీతో సంతానమైతే వారు వారసత్వంలో హక్కుదారులు. ఈ విధంగా చూస్తే బానిస స్త్రీకి కూడా భార్య హక్కులే ఉంటాయి. కేవలం మహ్ర్ మాత్రమే చెల్లించబడదు. చూడండి, **4:3, 24, 25, 24:32.**

وَالَّذِيْنَ هُمْ لِاَمٰنٰتِهِمْ وَعَهْدِهِمْ رٰعُوْنَ ۙ ٨

8. మరియు వారు, ఎవరైతే తమ పూచీలను (అమానతులను) మరియు తమ వాగ్దానాలను కాపాడుకుంటారో;[2]

وَالَّذِيْنَ هُمْ عَلٰى صَلَوٰتِهِمْ يُحَافِظُوْنَ ۘ ٩

9. మరియు వారు, ఎవరైతే తమ నమా'జ్‌లను కాపాడుకుంటారో!

اُولٰٓئِكَ هُمُ الْوٰرِثُوْنَ ۙ ١٠

10. అలాంటి వారే (స్వర్గానికి) వారసులు అవుతారు;

الَّذِيْنَ يَرِثُوْنَ الْفِرْدَوْسَ ۭ هُمْ فِيْهَا خٰلِدُوْنَ ١١

11. వారే ఫిర్‌దౌస్ స్వర్గానికి వారసులై, అందులో వారు శాశ్వతంగా ఉంటారు.[3]

وَلَقَدْ خَلَقْنَا الْاِنْسَانَ مِنْ سُلٰلَةٍ مِّنْ طِيْنٍ ۚ ١٢

12. మరియు వాస్తవంగా, మేము మానవుణ్ణి మట్టి యొక్క సారంతో సృష్టించాము.[4]

ثُمَّ جَعَلْنٰهُ نُطْفَةً فِيْ قَرَارٍ مَّكِيْنٍ ۠ ١٣

13. తరువాత అతనిని ఇంద్రియ బిందువుగా ఒక కోశంలో భద్రంగా ఉంచాము.[5]

ثُمَّ خَلَقْنَا النُّطْفَةَ عَلَقَةً فَخَلَقْنَا الْعَلَقَةَ مُضْغَةً فَخَلَقْنَا الْمُضْغَةَ عِظٰمًا فَكَسَوْنَا الْعِظٰمَ لَحْمًا ۤ ثُمَّ اَنْشَاْنٰهُ خَلْقًا اٰخَرَ ۭ فَتَبٰرَكَ اللّٰهُ اَحْسَنُ الْخٰلِقِيْنَ ۭ ١٤

14. ఆ తరువాత ఆ ఇంద్రియ బిందువును రక్తపుముద్దగా (జలగగా) మార్చాము. ఆ పైన ఆ రక్తపుముద్దను (జలగను) మాంసపు ముద్దగా (జీవాణువుల పిండంగా) మార్చాము, ఆ జీవాణువుల పిండంలో ఎముకలను ఏర్పరచి, ఆ ఎముకలను మాంసంతో కప్పాము. ఆ తరువాత దానిని మరొక (భిన్న) సృష్టిగా చేశాము. కావున శుభకరుడు (శుభప్రదుడు)[6] అయిన అల్లాహ్‌యే అత్యుత్తమ సృష్టికర్త.

ثُمَّ اِنَّكُمْ بَعْدَ ذٰلِكَ لَمَيِّتُوْنَ ۭ ١٥

15. ఆ తరువాత మీరు నిశ్చయంగా, మరణిస్తారు.

---

2. అమానాత్: అంటే మనఃపూర్వకంగా, బాధ్యతతో విధేయతతో, డ్యూటీ చేయటం, రహస్య మాటలను, విషయాలను కాపాడటం. చేసిన వాగ్దానాలను పూర్తిచేయటం మొదలైనవి.

3. ఫిర్‌దౌస్ అనేది స్వర్గాలలో అత్యున్నతమైనది. అక్కడి నుండియే స్వర్గపు నదులు ప్రారంభమవుతాయి. ('స'హీ'హ్ బు'ఖారీ).

4. మట్టితో, అంటే మానవుని సృష్టి భూమిలో ఉన్న పదార్థాలతోనే చేయబడింది. ఈ విషయం మనకు ఈ నాడు సైన్సు ద్వారా తెలిసింది.

5. తల్లి గర్భకోశంలో.

6. చూడండి, 7:54.

16. అటుపిమ్మట నిశ్చయంగా, మీరు పునరుత్థాన దినమున మరల లేపబడతారు.

ثُمَّ إِنَّكُمْ يَوْمَ الْقِيٰمَةِ تُبْعَثُونَ ١٦

17. మరియు వాస్తవానికి మేము మీ పై ఏడు మార్గాలను (ఆకాశాలను) సృష్టించాము.[7] మరియు మేము సృష్టి విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యంగాలేము.

وَلَقَدْ خَلَقْنَا فَوْقَكُمْ سَبْعَ طَرَآئِقَ ۖ وَمَا كُنَّا عَنِ الْخَلْقِ
غٰفِلِينَ ١٧

18. మరియు మేము ఆకాశంనుండి ఒక పరిమాణంతో వర్షాన్ని (నీటిని) కురిపించాము, పిదప దానిని భూమిలో నిలువజేశాము. మరియు నిశ్చయంగా, దానిని వెనక్కి తీసుకునే శక్తి మాకుంది.

وَأَنْزَلْنَا مِنَ السَّمَآءِ مَآءًۢ بِقَدَرٍ فَأَسْكَنّٰهُ فِي الْأَرْضِ ۖ
وَإِنَّا عَلٰى ذَهَابٍۢ بِهٖ لَقٰدِرُونَ ١٨

19. తరువాత దాని ద్వారా మేము మీ కొరకు ఖర్జూరపు తోటలను ద్రాక్ష తోటలను ఉత్పత్తిచేశాము; అందులో మీకు ఎన్నో ఫలాలు దొరుకుతాయి. మరియు వాటి నుండి మీరు తింటారు.

فَأَنْشَأْنَا لَكُمْ بِهٖ جَنّٰتٍ مِّنْ نَّخِيلٍ وَّأَعْنَابٍ لَّكُمْ
فِيهَا فَوَاكِهُ كَثِيرَةٌ وَّمِنْهَا تَأْكُلُونَ ١٩

20. మరియు సినాయి కొండ ప్రాంతంలో ఒక వృక్షం పెరుగుతున్నది, అది నూనె ఇస్తుంది మరియు (దాని ఫలం) తినేవారికి రుచికరమైన (కూరగా) ఉపయోగపడుతుంది.[8]

وَشَجَرَةً تَخْرُجُ مِنْ طُورِ سَيْنَآءَ تَنْۢبُتُ بِالدُّهْنِ
وَصِبْغٍ لِّلْأٰكِلِينَ ٢٠

21. మరియు నిశ్చయంగా, మీ పశువులలో మీకు ఒక గుణపాఠముంది. మేము వాటి కడుపులలో ఉన్నది (పాలు) మీకు త్రాపుతున్నాము. మరియు వాటిలో మీకు ఇంకా ఎన్నో ఇతరలాభాలు కూడా ఉన్నాయి. మరియు వాటి (మాంసం) మీరు తింటారు.

وَإِنَّ لَكُمْ فِي الْأَنْعَامِ لَعِبْرَةً ۖ نُّسْقِيكُمْ مِّمَّا فِي
بُطُونِهَا وَلَكُمْ فِيهَا مَنَافِعُ كَثِيرَةٌ وَّمِنْهَا تَأْكُلُونَ ٢١

22. మరియు వాటి మీద మరియు ఓడల మీద మీరు సవారిచేస్తారు.

وَعَلَيْهَا وَعَلَى الْفُلْكِ تُحْمَلُونَ ٢٢

---

7. చూడండి **2:29**.

8. ఇది జైతూన్ (ఆలివ్) వృక్షం.

23. మరియు వాస్తవానికి మేము నూ'హ్‌ను తనజాతి ప్రజల వద్దకు పంపాము. అతను వారితో అన్నాడు: "నా జాతి ప్రజలారా! అల్లాహ్‌నే ఆరాధించండి, మీకు ఆయన తప్ప మరొక ఆరాధ్యదేవుడు లేడు! ఏమీ? మీరు ఆయన యందు భయభక్తులు కలిగి ఉండరా?"

وَلَقَدْ أَرْسَلْنَا نُوحًا إِلَىٰ قَوْمِهِۦ فَقَالَ يَٰقَوْمِ ٱعْبُدُوا
ٱللَّهَ مَا لَكُم مِّنْ إِلَٰهٍ غَيْرُهُۥٓ ۖ أَفَلَا تَتَّقُونَ ﴿٢٣﴾

24. అతని జాతిలోని సత్యతిరస్కారులైన నాయకులు ఇలా అన్నారు: "ఇతను మీవంటి ఒక సాధారణ మానవుడే తప్ప మరేమీ కాడు! మీపై ఆధిక్యత పొందగోరుతున్నాడు. మరియు అల్లాహ్ తలుచుకుంటే దైవదూతలను పంపిఉండేవాడు. ఇలాంటి విషయం పూర్వీకులైన మన తాతముత్తాతలలో కూడ జరిగినట్లు మేము వినలేదే![9]

فَقَالَ ٱلْمَلَؤُا۟ ٱلَّذِينَ كَفَرُوا۟ مِن قَوْمِهِۦ مَا هَٰذَآ إِلَّا
بَشَرٌ مِّثْلُكُمْ يُرِيدُ أَن يَتَفَضَّلَ عَلَيْكُمْ وَلَوْ شَآءَ ٱللَّهُ
لَأَنزَلَ مَلَٰٓئِكَةً مَّا سَمِعْنَا بِهَٰذَا فِىٓ ءَابَآئِنَا ٱلْأَوَّلِينَ ﴿٢٤﴾

25. "ఇతడు కేవలం పిచ్చిపట్టిన మనిషి, కావున కొంతకాలం ఇతనిని సహించండి."

إِنْ هُوَ إِلَّا رَجُلٌۢ بِهِۦ جِنَّةٌ فَتَرَبَّصُوا۟ بِهِۦ حَتَّىٰ حِينٍ ﴿٢٥﴾

26. (నూ'హ్) అన్నాడు: "ఓ నా ప్రభూ! వీరు నన్ను అసత్యుడవని తిరస్కరిస్తున్నారు. కావున నాకు సహాయం చేయి."[10]

قَالَ رَبِّ ٱنصُرْنِى بِمَا كَذَّبُونِ ﴿٢٦﴾

27. కావున మేము అతనికి ఈ విధంగా దివ్యజ్ఞానం (వ'హీ) పంపాము: "మా పర్యవేక్షణలో, మా దివ్యజ్ఞానం (వ'హీ) ప్రకారం ఒక ఓడను తయారుచెయ్యి. తరువాత మా ఆజ్ఞ వచ్చినపుడు మరియు పొయ్యినుండి నీరు ఉబికినప్పుడు (పొంగినప్పుడు),[11] ఆ నావలో ప్రతిరకపు జంతుజాతి నుండి ఒక్కొక్క జంటను మరియు నీ పరివారపు వారిని ఎక్కించుకో - ఎవరిని గురించి అయితే ముందుగానే నిర్ణయం

فَأَوْحَيْنَآ إِلَيْهِ أَنِ ٱصْنَعِ ٱلْفُلْكَ بِأَعْيُنِنَا
وَوَحْيِنَا فَإِذَا جَآءَ أَمْرُنَا وَفَارَ ٱلتَّنُّورُ ۙ فَٱسْلُكْ
فِيهَا مِن كُلٍّ زَوْجَيْنِ ٱثْنَيْنِ وَأَهْلَكَ إِلَّا
مَن سَبَقَ عَلَيْهِ ٱلْقَوْلُ مِنْهُمْ ۖ وَلَا تُخَٰطِبْنِى
فِى ٱلَّذِينَ ظَلَمُوٓا۟ ۖ إِنَّهُم مُّغْرَقُونَ ﴿٢٧﴾

---

9. నూ'హ్ ('అ.స.) గాథ కొరకు చూడండి, **11:25-48**.

10. చూడండి, **54:10**.

11. ఫారత్తన్నూరు: కొందరు వ్యాఖ్యాతలు దీనిని భూమి ప్రతిభాగం నుండి నీటి ఊటలు ఉబికి రావటం, అని అన్నారు.

జరిగిందో వారుతప్ప! ఇక దుర్మార్గుల కొరకు నాతో మనవి చేయకు. నిశ్చయంగా, వారు ముంచివేయబడతారు.

فَاِذَا اسْتَوَيْتَ اَنْتَ وَمَنْ مَّعَكَ عَلَى الْفُلْكِ فَقُلِ الْحَمْدُ لِلّٰهِ الَّذِيْ نَجّٰىنَا مِنَ الْقَوْمِ الظّٰلِمِيْنَ ﴿٢٨﴾

28. "ఆ తరువాత నీవు మరియు నీతో ఉన్నవారు నావలోకి ఎక్కిన పిదప ఇలా ప్రార్థించండి: 'సర్వస్తోత్రాలకు అర్హుడు అల్లాహ్ మాత్రమే, ఆయనే మమ్మల్ని దుర్మార్గులనుండి విమోచనం కలిగించాడు.'

وَقُلْ رَّبِّ اَنْزِلْنِيْ مُنْزَلًا مُّبٰرَكًا وَّاَنْتَ خَيْرُ الْمُنْزِلِيْنَ ﴿٢٩﴾

29. "ఇంకా ఇలా ప్రార్థించు: 'ఓ నా ప్రభూ! నన్ను శుభప్రదమైన గమ్యస్థానంలో దించు. గమ్యస్థానానికి చేర్పించే వారిలో నీవే అత్యుత్తముడవు!' "[12]

اِنَّ فِيْ ذٰلِكَ لَاٰيٰتٍ وَّاِنْ كُنَّا لَمُبْتَلِيْنَ ﴿٣٠﴾

30. నిశ్చయంగా, ఇందులో (ఈ గాథలో) సూచనలున్నాయి. మరియు నిశ్చయంగా, మేము (ప్రజలను) పరీక్షకు గురిచేస్తూ ఉంటాము.

ثُمَّ اَنْشَاْنَا مِنْۢ بَعْدِهِمْ قَرْنًا اٰخَرِيْنَ ﴿٣١﴾

31. వారి తరువాత మేము మరొక తరాన్ని పుట్టించాము.[13]

فَاَرْسَلْنَا فِيْهِمْ رَسُوْلًا مِّنْهُمْ اَنِ اعْبُدُوا اللّٰهَ مَا لَكُمْ مِّنْ اِلٰهٍ غَيْرُهٗ ۭ اَفَلَا تَتَّقُوْنَ ﴿٣٢﴾

32. మరియు వారివద్దకు వారినుండియే, ఒక సందేశహరుణ్ణి పంపినప్పుడు, (అతను): "కేవలం అల్లాహ్‌నే ఆరాధించండి. మీకు ఆయన తప్ప మరొక ఆరాధ్యదైవం లేడు. ఏమీ? మీకు దైవభీతి లేదా?" అని అన్నాడు.

---

12. ప్రయాణం మొదలు పెట్టేటప్పుడు ఈ దు'ఆ చేయాలి. దైవప్రవక్త ('స'అస) తమ సవారిపై కూర్చుంటూ ఈ దు'ఆ చదివేవారు: 'అల్లాహుఅక్బర్. (**3** సార్లు, తరువాత) సుబ'హానల్లజీ స'ఖ్ఖరలనా హా'జా' వ మా కున్నా లహూ ముఖ్‌రినీన్. వ ఇన్నా ఇలా రబ్బినా లమున్ ఖలిబూన్.' (ఇవి ఆయతులు **43:13-14**)

13. ఈ జాతి హూద్ ('అ.స.) యొక్క 'ఆద్ జాతి అని చాలామంది వ్యాఖ్యాతల అభిప్రాయం.

33. దానికి, అతని జాతి వారిలోని - సత్యతిరస్కారులైనట్టి వారు, పరలోక సమావేశాన్ని అబద్ధమని నిరాకరించేవారు మరియు ఇహలోక జీవితంలో మేము భాగ్యవంతులుగా చేసినట్టి - నాయకులు ఇలా అన్నారు: "ఇతను మీ వంటి సాధారణ మానవుడే తప్ప మరేమీకాడు, మీరు తినేదే ఇతనూ తింటున్నాడు మరియు మీరు త్రాగేదే ఇతనూ త్రాగుతున్నాడు.

وقال الملأ من قومه الذين كفروا وكذبوا بلقاء
الآخرة وأترفناهم في الحياة الدنيا ما هذا إلا بشر
مثلكم يأكل مما تأكلون منه ويشرب مما
تشربون ﴿٣٣﴾

34. "మరియు ఒకవేళ మీరు మీ వంటి ఒక సాధారణ మానవుణ్ణి అనుసరించినట్లైతే! నిశ్చయంగా, మీరు నష్టపడిన వారవుతారు.

ولئن أطعتم بشرا مثلكم إنكم إذا لخاسرون ﴿٣٤﴾

35. "ఏమీ? మీరు మరణించి మట్టిగా ఎముకలుగా మారిపోయిన తరువాత కూడా తిరిగి లేపబడతారని ఇతను మీకు వాగ్దానం చేస్తున్నాడా? (**1/8**)

أيعدكم أنكم إذا متم وكنتم ترابا وعظاما أنكم
مخرجون ﴿٣٥﴾

36. * "అసంభవం! మీకు చేయబడే ఈ వాగ్దానం నెరవేరటం అసంభవం.

هيهات هيهات لما توعدون ﴿٣٦﴾

37. "ఇక మన జీవితం ఈ ప్రాపంచిక జీవితం మాత్రమే! మనం మరణించేదీ జీవించేదీ ఇక్కడే! మనం ఏ మాత్రమూ తిరిగి సజీవులుగా లేపబడము!

إن هي إلا حياتنا الدنيا نموت ونحيا وما نحن
بمبعوثين ﴿٣٧﴾

38. "ఇక ఇతను, ఈ వ్యక్తి అల్లాహ్ పేరుతో కేవలం అబద్ధాలు కల్పిస్తున్నాడు మరియు మేము ఇతనిని (ఇతని మాటలను) ఎన్నటికీ విశ్వసించలేము."

إن هو إلا رجل افترى على الله كذبا وما نحن
له بمؤمنين ﴿٣٨﴾

39. (ఆ ప్రవక్త) అన్నాడు: "ఓ నా ప్రభూ! వీరుచేసే నిందారోపణలనుండి నన్ను కాపాడు."

قال رب انصرني بما كذبون ﴿٣٩﴾

40. (అల్లాహ్) ఇలా సెలవిచ్చాడు: "వీరు కొంతకాలంలోనే పశ్చాత్తాపపడతారు."

قال عما قليل ليصبحن نادمين ﴿٤٠﴾

فَاَخَذَتۡهُمُ الصَّيۡحَةُ بِالۡحَقِّ فَجَعَلۡنٰهُمۡ غُثَآءً‌ ۚ فَبُعۡدًا لِّلۡقَوۡمِ الظّٰلِمِيۡنَ ﴿۴۱﴾

41. ఆ తరువాత సత్య (వాగ్దాన) ప్రకారం ఒక భయంకరమైన గర్జన ('సయ్'హా) వారిని చుట్టుముట్టింది. మేము వారిని చెత్తా చెదారంగా మార్చివేశాము. ఇక దుర్మార్గులైన జాతివారు ఈ విధంగానే దూరమైపోతారు (నాశనం చేయబడతారు)!

ثُمَّ اَنۡشَاۡنَا مِنۡۢ بَعۡدِهِمۡ قُرُوۡنًا اٰخَرِيۡنَ ؕ ﴿۴۲﴾

42. వారి తరువాత ఇతర తరాలవారిని పుట్టించాము.[14]

مَا تَسۡبِقُ مِنۡ اُمَّةٍ اَجَلَهَا وَمَا يَسۡتَاۡخِرُوۡنَ ؕ ﴿۴۳﴾

43. ఏ సమాజం వారు కూడా తమకు (నియమింపబడిన) గడువుకు ముందు కాలేరు మరియు దానికి వెనుక కాలేరు.[15]

ثُمَّ اَرۡسَلۡنَا رُسُلَنَا تَتۡرَا‌ ؕ كُلَّمَا جَآءَ اُمَّةً رَّسُوۡلُهَا كَذَّبُوۡهُ‌ فَاَتۡبَعۡنَا بَعۡضَهُمۡ بَعۡضًا وَّجَعَلۡنٰهُمۡ اَحَادِيۡثَ‌ ۚ فَبُعۡدًا لِّقَوۡمٍ لَّا يُؤۡمِنُوۡنَ ﴿۴۴﴾

44. ఆ తరువాత మేము మా సందేశ హరులను ఒకరి తరువాత ఒకరిని పంపుతూ వచ్చాము. ప్రతిసారి ఒకసమాజం వద్దకు దాని సందేశహరుడు వచ్చినప్పుడు, వారు అతనిని అసత్యుడని తిరస్కరించారు. వారిని ఒకరితరువాతఒకరిని నశింపజేస్తూ వచ్చాము. చివరకు వారిని గాథలుగా చేసి వదిలాము. ఇక విశ్వసించని ప్రజలు ఈ విధంగా దూరమైపోవు గాక (నాశనం చేయబడుగాక)!

ثُمَّ اَرۡسَلۡنَا مُوۡسٰى وَاَخَاهُ هٰرُوۡنَ ۙ بِاٰيٰتِنَا وَسُلۡطٰنٍ مُّبِيۡنٍۙ ﴿۴۵﴾

45. ఆ తరువాత మూసా మరియు అతని సోదరుడు హారూన్‌లను మా సూచనలతో మరియు స్పష్టమైన ప్రమాణంతో పంపాము;

اِلٰى فِرۡعَوۡنَ وَمَلَا۟ٮِٕهٖ فَاسۡتَكۡبَرُوۡا وَكَانُوۡا قَوۡمًا عَالِيۡنَ‌ۚ ﴿۴۶﴾

46. ఫిర్'ఔన్ మరియు అతని నాయకుల వద్దకు. కాని వారు దురహంకారం చూపారు, వారు తమ అహంభావంలో మునిగి ఉండేవారు.

---

14. వీరు 'సాలెహ్, లూ'త్, మరియు షు'ఐబ్ ('అలైహిమ్. స.)లు కావచ్చు. ఎందుకంటే సూరహ్ అల్-అ'అరాఫ్ (7) మరియు సూరహ్ హూద్ (11)లలో ఇదే వరుసలో వారి వృత్తాంతం పేర్కొనబడింది.

15. ఇదే విధమైన వాక్యానికి చూడండి, **15:5** మరియు దాని వ్యాఖ్యానం. దీని మరొక తాత్పర్యం ఈ విధంగా కూడా ఉంది: '*ఏ సమాజం కూడా తన నిర్ణీత గడువుకు, ముందు గానీ మరియు వెనక గానీ కాజాలదు.*'

فَقَالُوٓا أَنُؤۡمِنُ لِبَشَرَيۡنِ مِثۡلِنَا وَقَوۡمُهُمَا لَنَا عَٰبِدُونَ ٤٧

47. అపుడు వారన్నారు: "ఏమీ? మేము మా వంటి ఈ ఇద్దరు మానవులను విశ్వసించాలా? మరియు ఎవరి జాతివారైతే మా బానిసలుగా ఉన్నారో!"

فَكَذَّبُوهُمَا فَكَانُوا مِنَ ٱلۡمُهۡلَكِينَ ٤٨

48. కావున వారు, ఆ ఇరువురిని అసత్య వాదులని తిరస్కరించి, నాశనం చేయబడిన వారిలో చేరిపోయారు.

وَلَقَدۡ ءَاتَيۡنَا مُوسَى ٱلۡكِتَٰبَ لَعَلَّهُمۡ يَهۡتَدُونَ ٤٩

49. మరియు వాస్తవానికి మేము మూసాకు గ్రంథాన్ని ప్రసాదించాము, బహుశా వారు మార్గదర్శకత్వం పొందుతారేమోనని!

وَجَعَلۡنَا ٱبۡنَ مَرۡيَمَ وَأُمَّهُۥٓ ءَايَةً وَءَاوَيۡنَٰهُمَآ إِلَىٰ رَبۡوَةٍ ذَاتِ قَرَارٍ وَمَعِينٍ ٥٠

50. ఇక మర్యమ్ కుమారుణ్ణి మరియు అతని తల్లిని మేము (మా అనుగ్రహపు) సూచనగా చేశాము.[16] మరియు వారిద్దరికి ఉన్నతమైన, ప్రశాంతమైన నీడ, ప్రవహించే సెలయేళ్ళు మరియు చెలమలు గల స్థానంలో ఆశ్రయమిచ్చాము.

يَٰٓأَيُّهَا ٱلرُّسُلُ كُلُوا مِنَ ٱلطَّيِّبَٰتِ وَٱعۡمَلُوا صَٰلِحًاۖ إِنِّي بِمَا تَعۡمَلُونَ عَلِيمٞ ٥١

51. ఓ సందేశహరులారా! పరిశుద్ధమైన వస్తువులనే తినండి మరియు సత్కార్యాలు చేయండి.[17] నిశ్చయంగా, మీరు చేసేదంతా నాకు బాగా తెలుసు.

---

16. ఎందుకంటే: "మేము (అల్లాహ్) 'ఈసాను *తండ్రి లేనిదే* పుట్టించాము. ఏ విధంగానైతే మేము ఆదమ్‌ను *తల్లీ తండ్రి లేనిదే* మరియు 'హవ్వాను *తల్లిలేనిదే* ఆదమ్‌నుండి పుట్టించామో!"

17. అ'త్తయ్యిబాతు: అంటే పరిశుద్ధ వస్తువులు కొందరు వ్యాఖ్యాతలు వీటిని 'హలాల్ వస్తువులు అని అన్నారు. రెండూ సరైనవే. ఎందుకంటే ప్రతి పరిశుద్ధ వస్తువు 'హలాలే! అందుకే అల్లాహ్ (సు.తా.) అపరిశుద్ధ వస్తువులను 'హరాం చేశాడు. అ'అమాల్ 'సాలి'హ: సత్కార్యాలు అంటే ఏ కార్యాలైతే ఖుర్ఆన్ మరియు 'స'హీ'హ్ 'హదీస్'ల ప్రకారం ఉంటాయో! ఈ రెంటి మధ్య గాఢమైన సంబంధముంది. కావున వీటిని గురించి ప్రవక్తలందరికీ బోధింపబడింది. అందుకే ప్రవక్తలందరూ తాము పనిచేసి సంపాదించిన సంపాదన నుండే తినేవారు. చాలామంది ప్రవక్తలు కొంతకాలం గొర్ల కాపరులుగా పనిచేశారు, (బు'ఖారీ). ప్రవక్తలందరూ పురుషులే!

52. మరియు నిశ్చయంగా, మీ ఈ సమాజం ఒకే ఒక్క సమాజం మరియు నేనే మీ ప్రభువును, కావున మీరు నాయందే భయభక్తులు కలిగి ఉండండి.[18]

وَإِنَّ هَٰذِهِۦٓ أُمَّتُكُمْ أُمَّةً وَٰحِدَةً وَأَنَا۠ رَبُّكُمْ فَٱتَّقُونِ ٥٢

53. కాని వారు, తమ (ధర్మం) విషయంలో పరస్పర భేదాభిప్రాయాలు కల్పించుకొని, విభిన్నతెగలుగా చీలిపోయారు.[19] ప్రతివర్గం వారు, తాము అనుసరించే దానితో సంతోష పడుతున్నారు.[20]

فَتَقَطَّعُوٓا۟ أَمْرَهُم بَيْنَهُمْ زُبُرًا ۖ كُلُّ حِزْبٍۭ بِمَا لَدَيْهِمْ فَرِحُونَ ٥٣

54. కావున వారిని కొంతకాలం వరకు వారి మూఢత్వంలోనే మునిగి ఉండనివ్వు.

فَذَرْهُمْ فِى غَمْرَتِهِمْ حَتَّىٰ حِينٍ ٥٤

55. ఏమీ? మేము వారికి సంపదలు మరియు సంతానం సమృద్ధిగా ఇస్తున్నామంటే!

أَيَحْسَبُونَ أَنَّمَا نُمِدُّهُم بِهِۦ مِن مَّالٍ وَبَنِينَ ٥٥

56. మేము వారికి మేలుచేయటంలో తొందరపడుతున్నామని, వారు భావిస్తున్నారా?[21] అలా కాదు వారు గ్రహించటం లేదు!

نُسَارِعُ لَهُمْ فِى ٱلْخَيْرَٰتِ ۚ بَل لَّا يَشْعُرُونَ ٥٦

57. నిశ్చయంగా, ఎవరైతే, తమ ప్రభువు భయంవల్ల, భీతిపరులై ఉంటారో;

إِنَّ ٱلَّذِينَ هُم مِّنْ خَشْيَةِ رَبِّهِم مُّشْفِقُونَ ٥٧

58. మరియు ఎవరైతే, తమ ప్రభువు ఆయతులను విశ్వసిస్తారో;

وَٱلَّذِينَ هُم بِـَٔايَٰتِ رَبِّهِمْ يُؤْمِنُونَ ٥٨

59. మరియు ఎవరైతే తమ ప్రభువుకు ఎవ్వరినీ సాటిగా (భాగస్వాములుగా) కల్పించరో;

وَٱلَّذِينَ هُم بِرَبِّهِمْ لَا يُشْرِكُونَ ٥٩

---

18. ఉమ్మతున్: అంటే ఇక్కడ ధర్మం అని అర్థం. ప్రవక్తలందరి ధర్మం ఒక్కటే, 'ఇస్లాం' అంటే అల్లాహ్(సు.తా)కు విధేయులై ఉండి, ఆయన తప్ప మరొకరిని ఆరాధించకుండా ఉండటం. ఇటువంటి ఆయత్‌కు చూడండి, **21:92**.

19. చూడండి, **21:93**.

20. చూడండి, **22:67**. దైవప్రవక్త ('స'అస) అన్నారు: 'యూదులు **71** తెగలుగా మరియు క్రైస్తవులు **72** తెగలుగా చీలిపోయారు. కాని నా సమాజం వారు **73** తెగలుగా చీలిపోతారు.' (ఇబ్నె 'హంబల్, అబూ దావూద్, తిర్మిజీ', మరియు దారిమీ).

21. వాలు అక్షరాల (Italics)లో ఉన్న భాగం **55**వ ఆయతుకు చెందినది. వాక్యాన్ని అర్థం చేసుకోవటంలో భేదం రాకుండా ఉండటానికి ఇక్కడ చేర్చబడింది.

وَالَّذِينَ يُؤْتُونَ مَا آتَوا وَّقُلُوبُهُمْ وَجِلَةٌ أَنَّهُمْ إِلَىٰ رَبِّهِمْ رَاجِعُونَ ٦٠

60. మరియు ఎవరైతే, తాము ఇవ్వ వలసినది (జకాత్) ఇచ్చేటప్పుడు, నిశ్చయంగా వారు తమ ప్రభువు వైపుకు మరలిపోవలసి ఉన్నదనే భయాన్ని తమ హృదయాలలో ఉంచుకొని ఇస్తారో;

أُولَٰئِكَ يُسَارِعُونَ فِي الْخَيْرَاتِ وَهُمْ لَهَا سَابِقُونَ ٦١

61. ఇలాంటివారే మంచిపనులు చేయటంలో పోటీపడేవారు. మరియు వారు వాటిని చేయటానికి అందరికంటే ముందు ఉండేవారు.

وَلَا نُكَلِّفُ نَفْسًا إِلَّا وُسْعَهَا ۖ وَلَدَيْنَا كِتَابٌ يَنطِقُ بِالْحَقِّ ۚ وَهُمْ لَا يُظْلَمُونَ ٦٢

62. మరియు మేము ఏ ప్రాణిపై కూడా దాని శక్తికిమించిన భారం వేయము.[22] మరియు మావద్ద అంతా వ్రాయబడిన ఒక గ్రంథముంది, అది సత్యాన్ని పలుకుతుంది. మరియు వారికెలాంటి అన్యాయం జరుగదు.

بَلْ قُلُوبُهُمْ فِي غَمْرَةٍ مِّنْ هَٰذَا وَلَهُمْ أَعْمَالٌ مِّن دُونِ ذَٰلِكَ هُمْ لَهَا عَامِلُونَ ٦٣

63. అలాకాదు వారి హృదయాలు దీనిని గురించి అజ్ఞానంలో పడిఉన్నాయి ఇంతేగాక వారు చేసే (దుష్ట) కార్యాలు ఎన్నోఉన్నాయి వారు వాటిని చేస్తూనే ఉంటారు.[23]

حَتَّىٰ إِذَا أَخَذْنَا مُتْرَفِيهِم بِالْعَذَابِ إِذَا هُمْ يَجْأَرُونَ ٦٤

64. చివరకు, వారిలోని ఇహలోక భోగ భాగ్యాలలో మునిగిఉన్న వారిని శిక్షించటానికి మేము పట్టుకున్నప్పుడు, వారు మొర పెట్టుకుంటారు.[24]

لَا تَجْأَرُوا الْيَوْمَ ۖ إِنَّكُم مِّنَّا لَا تُنصَرُونَ ٦٥

65. (అప్పుడు వారితో ఇలా అనబడు తుంది): "ఈ రోజు మీరు మొరపెట్టుకోకండి! నిశ్చయంగా, మా తరఫునుండి మీకు ఎలాంటి సహాయం లభించడం జరుగదు.

قَدْ كَانَتْ آيَاتِي تُتْلَىٰ عَلَيْكُمْ فَكُنتُمْ عَلَىٰ أَعْقَابِكُمْ تَنكِصُونَ ٦٦

66. "వాస్తవానికి, నా సూచనలు మీకు వినిపించబడినప్పుడు, మీరు మీ మడమల మీద వెనుకకు తిరిగిపోయేవారు.

---

22. చూడండి, **2:286** మొదటి వాక్యం.

23. అంటే 'షిర్క్' కాక వేరే ఇతర పెద్ద పాపాలు.

24. చూడండి, **17:16.**

67. "దురహంకారంతో దానిని[25] గురించి వ్యర్థపు ప్రలాపాలలో రాత్రులు గడుపుతూ ఉండేవారు."

مُسْتَكْبِرِينَ بِهِۦ سَٰمِرًا تَهْجُرُونَ ﴿٦٧﴾

68. ఏమీ? వారు ఈ (దైవ) వాక్కును[26] గురించి ఎన్నడూ ఆలోచించలేదా? లేక వారి పూర్వీకులైన, వారి తాతముత్తాతల వద్దకు ఎన్నడూ రానిది, వారివద్దకు వచ్చిందనా?

أَفَلَمْ يَدَّبَّرُوا۟ ٱلْقَوْلَ أَمْ جَآءَهُم مَّا لَمْ يَأْتِ ءَابَآءَهُمُ ٱلْأَوَّلِينَ ﴿٦٨﴾

69. లేక వారు తమ సందేశహరుణ్ణి ఎరుగరా? అందుకే అతన్ని తిరస్కరిస్తున్నారా?

أَمْ لَمْ يَعْرِفُوا۟ رَسُولَهُمْ فَهُمْ لَهُۥ مُنكِرُونَ ﴿٦٩﴾

70. లేక: "అతనికి పిచ్చిపట్టింది!" అని అంటున్నారా? వాస్తవానికి, అతను వారివద్దకు సత్యాన్ని తెచ్చాడు. కాని చాలామంది సత్యాన్ని అసహ్యించుకుంటున్నారు.

أَمْ يَقُولُونَ بِهِۦ جِنَّةٌۢ ۚ بَلْ جَآءَهُم بِٱلْحَقِّ وَأَكْثَرُهُمْ لِلْحَقِّ كَٰرِهُونَ ﴿٧٠﴾

71. మరియు ఒకవేళ సత్యమే[27] వారి కోరికలకు అనుగుణంగా ఉంటే భూమ్యాకాశాలు మరియు వాటిలో ఉన్నదంతా నాశనమైపోయేది. వాస్తవానికి మేము వారి వద్దకు హితబోధను పంపాము.[28] కాని వారు తమ హితబోధ నుండి ముఖం త్రిప్పుకుంటున్నారు.

وَلَوِ ٱتَّبَعَ ٱلْحَقُّ أَهْوَآءَهُمْ لَفَسَدَتِ ٱلسَّمَٰوَٰتُ وَٱلْأَرْضُ وَمَن فِيهِنَّ ۚ بَلْ أَتَيْنَٰهُم بِذِكْرِهِمْ فَهُمْ عَن ذِكْرِهِم مُّعْرِضُونَ ﴿٧١﴾

72. లేక నీవు (ఓ ము'హమ్మద్!) వారిని ప్రతిఫలం ఏమైనా అడుగుతున్నావా? నీ ప్రభువు ఇచ్చే ప్రతిఫలమే ఎంతో మేలైనది. ఆయనే అందరికంటే శ్రేష్ఠుడైన ఉపాధిప్రదాత.

أَمْ تَسْـَٔلُهُمْ خَرْجًا فَخَرَاجُ رَبِّكَ خَيْرٌ ۖ وَهُوَ خَيْرُ ٱلرَّٰزِقِينَ ﴿٧٢﴾

73. మరియు నిశ్చయంగా, నీవు వారిని ఋజుమార్గం వైపునకు పిలుస్తున్నావు.

وَإِنَّكَ لَتَدْعُوهُمْ إِلَىٰ صِرَٰطٍ مُّسْتَقِيمٍ ﴿٧٣﴾

---

25. బిహీ: దానిని గురించి అంటే, చాలామంది వ్యాఖ్యాతలు క'అబహ్ అని అంటారు. అంటే మక్కా. ముష్రిక్ ఖురైషులు తాము క'అబహ్ గృహపు కార్యకర్తలని దురహంకారంతో వ్యవహరిస్తూ ము'హమ్మద్('స'అస)పై అవతరింపజేయబడిన ఖుర్ఆన్‌ను గురించి వ్యర్థపుమాటలు పలికేవారు. ఇతర వ్యాఖ్యాతలు అంటారు: 'బిహీ అంటే ఖుర్ఆన్. దానిని గురించి వ్యర్థపుమాటలాడుతూ రాత్రులు గడిపేవారు.' చూడండి, 31:6.

26. దైవవాక్కు అంటే ఖుర్ఆన్.

27. అల్-'హఖ్ఖు: అంటే ధర్మం మరియు షరీయత్. (ధర్మశాసనం).

28. అజ్-జి'క్రు: అంటే దివ్యఖుర్ఆన్. చూడండి, 21:10.

وَاِنَّ الَّذِیْنَ لَا یُؤْمِنُوْنَ بِالْاٰخِرَةِ عَنِ الصِّرَاطِ
لَنٰكِبُوْنَ ﴿٧٤﴾

74. మరియు నిశ్చయంగా, పరలోకాన్ని నమ్మనివారు (ఋజు) మార్గం నుండి వైదొలగినవారే! (**1/4**)

وَلَوْ رَحِمْنٰهُمْ وَكَشَفْنَا مَا بِهِمْ مِّنْ ضُرٍّ لَّلَجُّوْا فِیْ
طُغْیَانِهِمْ یَعْمَهُوْنَ ﴿٧٥﴾

75. * ఒకవేళ మేము వారిని కరుణించి, (ఇహలోకంలో వారికున్న) ఆపదను తొలగించినా! వారు తలబిరుసుతనంతో పట్టువిడువకుండా త్రోవతప్పి సంచరిస్తూ ఉంటారు.

وَلَقَدْ اَخَذْنٰهُمْ بِالْعَذَابِ فَمَا اسْتَكَانُوْا لِرَبِّهِمْ
وَمَا یَتَضَرَّعُوْنَ ﴿٧٦﴾

76. మరియు వాస్తవానికి, మేము వారిని శిక్షకు గురిచేశాము.[29] అయినా వారు తమ ప్రభువుముందు వంగలేదు మరియు వారు వినమ్రులు కూడా కాలేదు.

حَتّٰۤی اِذَا فَتَحْنَا عَلَیْهِمْ بَابًا ذَا عَذَابٍ شَدِیْدٍ
اِذَا هُمْ فِیْهِ مُبْلِسُوْنَ ﴿٧٧﴾

77. చివరకు మేము వారికొరకు కఠిన శిక్షా ద్వారాన్ని తెరిచాము. అప్పుడు వారు నిరాశచెందిన వారయ్యారు.

وَهُوَ الَّذِیْۤ اَنْشَاَ لَكُمُ السَّمْعَ وَالْاَبْصَارَ وَالْاَفْـِٕدَةَ ؕ
قَلِیْلًا مَّا تَشْكُرُوْنَ ﴿٧٨﴾

78. మరియు ఆయనే, మీకు వినేశక్తినీ, చూసేశక్తినీ మరియు (అర్థంచేసుకోవటానికి) హృదయాలనుసృజించినవాడు!అయినామీరెంత తక్కువగా కృతజ్ఞతలు తెలుపుతున్నారు!

وَهُوَ الَّذِیْ ذَرَاَكُمْ فِی الْاَرْضِ وَاِلَیْهِ
تُحْشَرُوْنَ ﴿٧٩﴾

79. మరియు మిమ్మల్ని భూమిపై వ్యాపింపజేసినవాడు ఆయనే. మరియు ఆయన వద్దనే మీరంతా సమావేశపరచబడతారు.

وَهُوَ الَّذِیْ یُحْیٖ وَیُمِیْتُ وَلَهُ اخْتِلَافُ الَّیْلِ
وَالنَّهَارِ ؕ اَفَلَا تَعْقِلُوْنَ ﴿٨٠﴾

80. మరియు మీకు జీవితాన్ని ఇచ్చేవాడు మరియు మరణింపజేసేవాడు ఆయనే! మరియు రాత్రింబవళ్ళ మార్పు ఆయన అధీనంలోనే ఉంది. ఏమీ? మీరిది అర్థంచేసుకోలేరా?

بَلْ قَالُوْا مِثْلَ مَا قَالَ الْاَوَّلُوْنَ ﴿٨١﴾

81. కాని వారు తమ పూర్వీకులు పలికినట్లే పలుకుతున్నారు.

قَالُوْۤا ءَاِذَا مِتْنَا وَكُنَّا تُرَابًا وَّعِظَامًا ءَاِنَّا
لَمَبْعُوْثُوْنَ ﴿٨٢﴾

82. వారంటున్నారు: "ఏమీ? మేము మరణించి, మట్టిగా మరియు ఎముకలుగా మారిపోయిన తరువాత కూడా మళ్ళీ సజీవులుగా లేపబడతామా?

---

29. ఇక్కడ శిక్ష అంటే బద్ర్ యుద్ధరంగంలో ముష్రికులకు సంభవించిన పరాభవం. లేక దైవ ప్రవక్త ('స'అస)ప్రార్థనవల్ల మక్కా ముష్రిక్‌లపై వచ్చిన కరువుకాలం కావచ్చు. (ఇబ్నె-కసీ'ర్).

لَقَدْ وُعِدْنَا نَحْنُ وَآبَاؤُنَا هَٰذَا مِن قَبْلُ إِنْ هَٰذَا إِلَّا أَسَاطِيرُ الْأَوَّلِينَ ﴿٨٣﴾

83. "వాస్తవానికి, ఇటువంటి వాగ్దానాలు, మాకూ మరియు మాకు పూర్వం మా తాత ముత్తాతలకు చేయబడినవే! వాస్తవానికి ఇవి కేవలం పూర్వకాలపు కట్టుకథలు మాత్రమే."[30]

قُل لِّمَنِ الْأَرْضُ وَمَن فِيهَا إِن كُنتُمْ تَعْلَمُونَ ﴿٨٤﴾

84. వారిని ఇలా అడుగు: "ఈ భూమి మరియు ఇందులో ఉన్నదంతా ఎవరికి చెందినదో మీకు తెలిస్తే చెప్పండి?"

سَيَقُولُونَ لِلَّهِ ۚ قُلْ أَفَلَا تَذَكَّرُونَ ﴿٨٥﴾

85. వారంటారు: "అల్లాహ్ కే!" వారితో అను: "అయినా మీరు హితోపదేశం స్వీకరించరా?"

قُلْ مَن رَّبُّ السَّمَاوَاتِ السَّبْعِ وَرَبُّ الْعَرْشِ الْعَظِيمِ ﴿٨٦﴾

86. వారిని అడుగు: "సప్తాకాశాల ప్రభువు మరియు సర్వోత్తమ సింహాసనానికి ('అర్షుకు) ప్రభువు ఎవరు?"[31]

سَيَقُولُونَ لِلَّهِ ۚ قُلْ أَفَلَا تَتَّقُونَ ﴿٨٧﴾

87. వారంటారు: "అల్లాహ్ మాత్రమే!" అని. వారితో అను: "అయితే మీరెందుకు ఆయనపట్ల భయభక్తులు కలిగిఉండరు?"

قُلْ مَن بِيَدِهِ مَلَكُوتُ كُلِّ شَيْءٍ وَهُوَ يُجِيرُ وَلَا يُجَارُ عَلَيْهِ إِن كُنتُمْ تَعْلَمُونَ ﴿٨٨﴾

88. వారిని ఇలా అడుగు: "మీకు తెలిస్తే చెప్పండి! ప్రతి దానిపై పాలనాధికారం ఎవరి చేతిలో ఉంది? మరియు ప్రతిదానికి శరణమిచ్చేవాడు ఆయనే మరియు ఆయనకు వ్యతిరేకంగా శరణమివ్వగల వాడెవ్వడూ లేనివాడు, ఎవరు?"

سَيَقُولُونَ لِلَّهِ ۚ قُلْ فَأَنَّىٰ تُسْحَرُونَ ﴿٨٩﴾

89. వారంటారు: "అల్లాహ్ మాత్రమే!" వారితో అను: "అయితే మీరెందుకు మాయాజాలానికి గురిఅవుతున్నారు (మోసగింప బడుతున్నారు)?"

بَلْ أَتَيْنَاهُم بِالْحَقِّ وَإِنَّهُمْ لَكَاذِبُونَ ﴿٩٠﴾

90. అలాకాదు! మేము వారికి సత్యాన్ని అందజేశాము. మరియు నిశ్చయంగా, వారే అసత్యవాదులు!

---

30. అసా'తీరున్: అంటే పూర్వకాలంలో వ్రాసిపెట్టిన కట్టుకథలు. అంటే పునరుత్థానమని నీవు ('స'అస) అంటున్నది మేము ఎన్నో తరాలనుండి వింటున్న గాథయే! అది ఎప్పుడు రానున్నది? ఇది కేవలం ఒక కట్టుకథ!

31. చూడండి, 2:29, 7:54 మరియు 9:129.

مَا اتَّخَذَ اللّٰهُ مِنْ وَّلَدٍ وَّمَا كَانَ مَعَهٗ مِنْ اِلٰهٍ اِذًا لَّذَهَبَ كُلُّ اِلٰهٍۢ بِمَا خَلَقَ وَلَعَلَا بَعْضُهُمْ عَلٰى بَعْضٍ ؕ سُبْحٰنَ اللّٰهِ عَمَّا يَصِفُوْنَ ۙ﴿۹۱﴾

91. అల్లాహ్ ఎవ్వరినీ కూడా తనకు సంతానంగా చేసుకోలేదు మరియు ఆయనతో పాటు మరొక ఆరాధ్యదేవుడు లేడు. అలా అయితే ప్రతిదేవుడు తన సృష్టితో వేరైపోయే వాడు మరియు వారు ఒకరిపైనొకరు ప్రాబల్యం పొందగోరే వారు. అల్లాహ్! వారు కల్పించే వాటికి అతీతుడు.[32]

عٰلِمِ الْغَيْبِ وَالشَّهَادَةِ فَتَعٰلٰى عَمَّا يُشْرِكُوْنَ ﴿۹۲﴾

92. ఆయన అగోచర మరియు గోచర విషయాల జ్ఞానం గలవాడు. వారు సాటికల్పించే భాగస్వాముల కంటే, ఆయన అత్యున్నతుడు.

قُلْ رَّبِّ اِمَّا تُرِيَنِّيْ مَا يُوْعَدُوْنَ ۙ﴿۹۳﴾

93. (ఓ ము'హమ్మద్!) ఇలా ప్రార్థించు: "ఓ నా ప్రభూ! ఏ (శిక్ష అయితే) వారికి (అవిశ్వాసులకు) వాగ్దానం చేయబడిఉన్నదో దానిని నీవు నాకు చూపనున్నచో!

رَبِّ فَلَا تَجْعَلْنِيْ فِي الْقَوْمِ الظّٰلِمِيْنَ ﴿۹۴﴾

94. "ఓ నా ప్రభూ! నన్ను ఈ దుర్మార్గ ప్రజలలో చేర్చకు."[33]

وَاِنَّا عَلٰٓى اَنْ نُّرِيَكَ مَا نَعِدُهُمْ لَقٰدِرُوْنَ ﴿۹۵﴾

95. మరియు నిశ్చయంగా, మేము, వారికి (అవిశ్వాసులకు) వాగ్దానము చేసింది (శిక్ష), నీకు చూపగల సమర్థులము.

اِدْفَعْ بِالَّتِيْ هِيَ اَحْسَنُ السَّيِّئَةَ ؕ نَحْنُ اَعْلَمُ بِمَا يَصِفُوْنَ ﴿۹۶﴾

96. చెడును, మంచితనముతో నివారించు.[34] వారు ఆపాదించే విషయాలు మాకు బాగాతెలుసు.

وَقُلْ رَّبِّ اَعُوْذُ بِكَ مِنْ هَمَزٰتِ الشَّيٰطِيْنِ ۙ﴿۹۷﴾

97. మరియు ఇలా ప్రార్థించు: "ఓ నా ప్రభూ! షై'తానులు రేకెత్తించే కలతలనుండి (రక్షణపొందటానికి) నేను నీ శరణు వేడుకుంటున్నాను.

---

32. చూడండి, **6:100**.

33. దైవప్రవక్త ('స'అస) ఇలా ప్రార్థించారు: 'ఓ అల్లాహ్ (సు.తా.)! ఒకవేళ నీవు ఈ సమాజాన్ని పరీక్షించగోరితే, లేక శిక్షించగోరితే! అంతకు ముందే నన్ను ఈ ప్రపంచం నుండి లేపుకో!' (తిర్మిజీ', అ'హ్మద్).

34. చూడండి, **13:22** చివరి వాక్యం మరియు **41:34-35**.

98. "మరియు ఓ నా ప్రభూ! అవి నావద్దకు రాకుండా ఉండాలని, నేను నీ శరణు వేడుకుంటున్నాను."[35]

وَأَعُوذُ بِكَ رَبِّ أَن يَحْضُرُونِ ﴿٩٨﴾

99. చివరికి వారిలో ఒకడికి మరణం సమీపించినప్పుడు వాడిలా వేడుకుంటాడు: "ఓ నా ప్రభూ! నన్ను తిరిగి (భూలోకానికి) పంపు;

حَتَّىٰٓ إِذَا جَآءَ أَحَدَهُمُ ٱلْمَوْتُ قَالَ رَبِّ ٱرْجِعُونِ ﴿٩٩﴾

100. "నేను చేయకుండా వచ్చిన సత్కార్యాలు చేయటానికి."[36] అది కాని పని. నిశ్చయంగా, అది అతని నోటిమాట మాత్రమే![37] ఇక (ఈ మరణించిన) వారు తిరిగి లేపబడేదినం వరకు వారి ముందు ఒక అడ్డుతెర (బర్'జ'ఖ్) ఉంటుంది.[38]

لَعَلِّىٓ أَعْمَلُ صَٰلِحًا فِيمَا تَرَكْتُ ۚ كَلَّآ ۚ إِنَّهَا كَلِمَةٌ هُوَ قَآئِلُهَا ۖ وَمِن وَرَآئِهِم بَرْزَخٌ إِلَىٰ يَوْمِ يُبْعَثُونَ ﴿١٠٠﴾

101. ఆ తరువాత బాకా ఊదబడిన దినమున వారి మధ్య ఎలాంటి సంబంధాలు ఉండవు. మరియు వారు ఒకరినొకరు పలుకరించుకోరు కూడా!

فَإِذَا نُفِخَ فِى ٱلصُّورِ فَلَآ أَنسَابَ بَيْنَهُمْ يَوْمَئِذٍ وَلَا يَتَسَآءَلُونَ ﴿١٠١﴾

102. ఇక ఎవరి (సత్కార్యాల) పళ్ళాలు బరువుగా ఉంటాయో, అలాంటి వారే సాఫల్యం పొందే వారు.

فَمَن ثَقُلَتْ مَوَٰزِينُهُۥ فَأُو۟لَٰٓئِكَ هُمُ ٱلْمُفْلِحُونَ ﴿١٠٢﴾

103. మరియు ఎవరి పళ్ళాలు తేలికగా ఉంటాయో, అలాంటివారే తమనుతాము నష్టానికి గురిచేసుకున్నవారు; వారే నరకంలో శాశ్వతంగా ఉండేవారు.

وَمَنْ خَفَّتْ مَوَٰزِينُهُۥ فَأُو۟لَٰٓئِكَ ٱلَّذِينَ خَسِرُوٓا۟ أَنفُسَهُمْ فِى جَهَنَّمَ خَٰلِدُونَ ﴿١٠٣﴾

---

35. కావున ప్రతి కార్యానికి ముందు: 'బిస్మిల్లా హి'ర్ర'హ్మా నిర్ర'హీమ్' చదవండి. అని దైవప్రవక్త ('స'అస) అన్నారు. దీనిని గురించి 'హదీస్'లలో, దు'ఆలు కూడా పేర్కొనబడ్డాయి. (ముస్నద్ అ'హ్మద్ **2/181**, అబూ దావూద్, తిర్మిజీ').

36. ఈ దు'ఆ ప్రతి సత్యతిరస్కారి: (**1**) మరణం ఆసన్నమైనప్పుడు, (**2**) పునరుత్థానదినమున, అల్లాహ్ (సు.తా.) సమక్షంలో హాజరుచేయబడినప్పుడు మరియు (**3**) నరకంలోకి త్రోయబడినప్పుడు చేస్తాడు. కాని సఫలుడు కాడు. ఈ వాక్యం ఖుర్ఆన్‌లో అనేకసార్లు వచ్చింది. చూడండి, **63:10-11, 14:44, 7:53, 32:12, 6:27-28, 40:11-12, 35:37** మొదలైనవి.

37. అది కానిపని, చూడండి, **6:28**.

38. ఇహలోక మరియు పరలోక జీవితపు మధ్య కాలాన్ని బర్'జ'ఖ్ అంటారు.

104. అగ్ని వారి ముఖాలను కాల్చి వేస్తుంది.[39] వారి పెదవులు బిగించుకుపోయి పళ్ళు బయటపడతాయి.

تَلْفَحُ وُجُوهَهُمُ النَّارُ وَهُمْ فِيهَا كَالِحُونَ ١٠٤

105. (వారిని అల్లాహ్ ఇలా ప్రశ్నిస్తాడు): "ఏమీ? నా సూచనలు మీకు వినిపించబడ లేదా? అప్పుడు మీరు వాటిని అసత్యాలని తిరస్కరిస్తూ ఉండే వారు కదా?"

أَلَمْ تَكُنْ آيَاتِي تُتْلَىٰ عَلَيْكُمْ فَكُنتُم بِهَا تُكَذِّبُونَ ١٠٥

106. వారిలా అంటారు: "ఓ మా ప్రభూ! మా దురదృష్టం మమ్మల్ని క్రమ్ముకొని ఉండింది. మేము మార్గభ్రష్టులమైన వారిగా ఉండేవారం!

قَالُوا رَبَّنَا غَلَبَتْ عَلَيْنَا شِقْوَتُنَا وَكُنَّا قَوْمًا ضَالِّينَ ١٠٦

107. "ఓ మా ప్రభూ! మమ్మల్ని దీని (ఈ నరకం) నుండి బయటకుతీయి. ఒకవేళ మేము మరల (పాపాలు) చేస్తే, మేము నిశ్చయంగా, దుర్మార్గులమే!"

رَبَّنَا أَخْرِجْنَا مِنْهَا فَإِنْ عُدْنَا فَإِنَّا ظَالِمُونَ ١٠٧

108. ఆయన (అల్లాహ్) అంటాడు: "దానిలోనే పరాభవంతో పడిఉండండి మరియు నాతో మాట్లాడకండి!"

قَالَ اخْسَئُوا فِيهَا وَلَا تُكَلِّمُونِ ١٠٨

109. నిశ్చయంగా నాదాసులలో కొందరు ఇలా ప్రార్థించేవారున్నారు: "ఓ మా ప్రభూ! మేము విశ్వసించాము, మమ్మల్ని క్షమించు మరియు మమ్మల్ని కరుణించు మరియు కరుణించేవారిలో నీవే అత్యుత్తముడవు!"

إِنَّهُ كَانَ فَرِيقٌ مِّنْ عِبَادِي يَقُولُونَ رَبَّنَا آمَنَّا فَاغْفِرْ لَنَا وَارْحَمْنَا وَأَنتَ خَيْرُ الرَّاحِمِينَ ١٠٩

110. కాని మీరు వారిని పరిహాసానికి గురిచేసే వారు, చివరకు (ఆ పరిహాసమే) మిమ్మల్ని నా ధ్యానంనుండి మరపింప జేసింది మరియు మీరు వారిమీద నవ్వేవారు (ఎగతాళి చేసేవారు)!

فَاتَّخَذْتُمُوهُمْ سِخْرِيًّا حَتَّىٰ أَنسَوْكُمْ ذِكْرِي وَكُنتُم مِّنْهُمْ تَضْحَكُونَ ١١٠

111. నిశ్చయంగా, ఈ రోజు నేను వారికి, వారి సహనానికి తగిన ప్రతిఫలాన్ని ఇచ్చాను. నిశ్చయంగా వారే విజయం పొందిన వారు!

إِنِّي جَزَيْتُهُمُ الْيَوْمَ بِمَا صَبَرُوا أَنَّهُمْ هُمُ الْفَائِزُونَ ١١١

---

39. ముఖం ఎందుకు పేర్కొనబడిందంటే మానవ ఉనికికి అన్నిటికంటే ముఖ్యమైన అంశం ముఖమే! నరకాగ్ని మాత్రం శరీరాన్నంతా కాల్చుతుంది.

112. (అల్లాహ్) ఇలా ప్రశ్నిస్తాడు: "మీరు భూమిలో ఎన్ని సంవత్సరాలు గడిపారు?"

قٰلَ كَمۡ لَبِثۡتُمۡ فِى الۡاَرۡضِ عَدَدَ سِنِيۡنَ ﴿١١٢﴾

113. వారిలా జవాబు ఇస్తారు: "మేమక్కడ ఒక్క దినమో లేక దినపు కొంతభాగమో ఉంటిమి. లెక్కపెట్టినవారిని అడుగు!"[40]

قَالُوۡا لَبِثۡنَا يَوۡمًا اَوۡ بَعۡضَ يَوۡمٍ فَسۡـَٔلِ الۡعَآدِّيۡنَ ﴿١١٣﴾

114. (అల్లాహ్) అంటాడు: "మీరక్కడ ఉన్నది కొంతకాలం మాత్రమే! ఒకవేళ ఇది మీరు తెలుసుకొని ఉంటే (ఎంత బాగుండేది)!

قٰلَ اِنۡ لَّبِثۡتُمۡ اِلَّا قَلِيۡلًا لَّوۡ اَنَّكُمۡ كُنۡتُمۡ تَعۡلَمُوۡنَ ﴿١١٤﴾

115. "ఏమీ? వాస్తవానికి మేము మిమ్మల్ని వృథాగానే పుట్టించామని మరియు మీరు మా వైపునకు ఎన్నడూ మరలిరారని భావించారా?"

اَفَحَسِبۡتُمۡ اَنَّمَا خَلَقۡنٰكُمۡ عَبَثًا وَّاَنَّكُمۡ اِلَيۡنَا لَا تُرۡجَعُوۡنَ ﴿١١٥﴾

116. కావున (తెలుసుకోండి) అల్లాహ్ అత్యున్నతుడు, నిజమైన విశ్వ సార్వభౌముడు,[41] ఆయన తప్ప మరొక ఆరాధ్య దేవుడు లేడు. ఆయనే గౌరవప్రదమైన సింహాసనానికి ('అర్షుకు) ప్రభువు!

فَتَعٰلَى اللّٰهُ الۡمَلِكُ الۡحَـقُّ‌ۚ لَاۤ اِلٰهَ اِلَّا هُوَ‌ۚ رَبُّ الۡعَرۡشِ الۡكَرِيۡمِ ﴿١١٦﴾

117. ఇక ఎవడైనా అల్లాహ్‌తో పాటు మరొక దైవాన్ని తనవద్ద దాని కొరకు ఎలాంటి ఆధారం లేకుండానే ప్రార్థిస్తాడో! నిశ్చయంగా, అతని లెక్క అతని ప్రభువువద్ద ఉంది. నిశ్చయంగా, సత్యతిరస్కారులు సాఫల్యము పొందలేరు.[42]

وَمَنۡ يَّدۡعُ مَعَ اللّٰهِ اِلٰهًا اٰخَرَ ۙ لَا بُرۡهَانَ لَهٗ بِهٖ ۙ فَاِنَّمَا حِسَابُهٗ عِنۡدَ رَبِّهٖ‌ ؕ اِنَّهٗ لَا يُفۡلِحُ الۡكٰفِرُوۡنَ ﴿١١٧﴾

118. కావున నీవు ఇలా ప్రార్థించు: "ఓ నా ప్రభూ! నన్ను క్షమించు, నన్ను కరుణించు, కరుణించే వారిలో నీవే అత్యుత్తముడవు!" (3/8)

وَقُلْ رَّبِّ اغۡفِرۡ وَارۡحَمۡ وَاَنۡتَ خَيۡرُ الرّٰحِمِيۡنَ ﴿١١٨﴾

*****

---

40. ఈ లెక్కపెట్టే వారు దైవదూతలు.

41. చూడండి 20:114 వ్యాఖ్యానం 63.

42. నిజమైన సాఫల్యం, స్వర్గ నివాసమే కాని ఇహలోకంలోని ఆస్తిపాస్తులు, సంతానం హోదాలు, పేరు ప్రతిష్ఠలు మొదలైనవికావు.

***

24. సూరహ్ అన్-నూర్

سُورَةُ النُّورِ

అన్-నూరు: అంటే జ్యోతి, ప్రకాశం, వెలుగు. అన్-నిసా (4), అన్-నూర్ (24) మరియు అల్-అ'హ్'జాబ్ (33) సూరాహ్‌లలో స్త్రీల యొక్క సమస్యలు మరియు వాటి పరిష్కారాలు పేర్కొనబడ్డాయి. ఈసూరహ్ 5వ హి'జ్రీచివరికాలంలో లేక 6వహి'జ్రీ మొదటికాలంలో మదీనాలో అవతరింపజేయబడింది. ఇందులో 64 ఆయతులు ఉన్నాయి. దీని పేరు 35వ ఆయత్ నుండి తీసుకోబడింది. ఇందులో వ్యక్తిగత గౌరవపు ప్రాముఖ్యత తెలుపబడింది, ఆయత్‌లు 27-34 మరియు ఆయత్‌లు 11-20లలో బనూ ము'స్'తలిఖ్ దండయాత్రలో సంభవించిన సంఘటనను గురించి ఉంది. ఆయత్‌లు 2-9లలో వ్యభిచారానికి గురించిన శాసనాలు ఉన్నాయి.

بِسۡمِ ٱللَّهِ ٱلرَّحۡمَٰنِ ٱلرَّحِيمِ

అనంత కరుణామయుడు అపార కరుణాప్రదాత అయిన అల్లాహ్ పేరుతో

سُورَةٌ أَنزَلۡنَٰهَا وَفَرَضۡنَٰهَا وَأَنزَلۡنَا فِيهَآ ءَايَٰتِۭ بَيِّنَٰتٖ لَّعَلَّكُمۡ تَذَكَّرُونَ ۝١

1. * ఇది ఒక సూరహ్! మేమే దీనిని అవతరింపజేశాము మరియు మేము దీనిని విధిగాజేశాము మరియు బహుశా మీరు గుణపాఠం నేర్చుకుంటారని, మే మిందులో స్పష్టమైన సూచనలను (ఆయాత్‌లను) అవతరింపజేశాము.

ٱلزَّانِيَةُ وَٱلزَّانِي فَٱجۡلِدُواْ كُلَّ وَٰحِدٖ مِّنۡهُمَا مِاْئَةَ جَلۡدَةٖۖ وَلَا تَأۡخُذۡكُم بِهِمَا رَأۡفَةٞ فِي دِينِ

2. వ్యభిచారిణి మరియు వ్యభిచారుడు, ఈ ఇద్దరిలో ప్రతి ఒక్కరికి నూరేసి కొరడా దెబ్బలు కొట్టండి.[1] మరియు మీకు అల్లాహ్ యందు

---

1. 'మరియు మీ స్త్రీలలో ఎవరైనా వ్యభిచారానికి పాల్పడితే, వారికి వ్యతిరేకంగా, మీలోనుండి నలుగురి సాక్ష్యం తీసుకోండి. వారు (నలుగురు) సాక్ష్యమిస్తే, వారు మరణించే వరకైనా, లేదా వారి కొరకు అల్లాహ్ ఏదైనా మార్గం చూపించేవరకైనా, వారిని ఇండ్లలో నిర్బంధించండి.' అని 4:15లో వచ్చింది. ఇక్కడ: 'వ్యభిచారిణి మరియు వ్యభిచారుడు, ఈ ఇద్దరిలో ప్రతి ఒక్కరికి నూరేసి కొరడా దెబ్బలు కొట్టండి.' అని వచ్చింది. ఈ శిక్ష పెండ్లికాని వారిది. ఇక పెండ్లి అయిన వారు వ్యభిచారం చేస్తే రాళ్ళు రువ్వి చంపండి. అని ముస్లిం, కితాబ్ అల్ 'హూదూద్, బాబ్ 'హద్ అ'జ్జానిలో ఉంది. ఇంకా ఎన్నో 'హదీసు'లు మరియు దైవ ప్రవక్త ('స'అస) మరియు 'స'హాబీలు అమలుపరచిన విధానాలు మరియు ముస్లిం సమాజంలోని ఏకాభిప్రాయాలు ఉన్నాయి. వీటిననుసరించి వివాహితులైన స్త్రీపురుషులు వ్యభిచారం చేస్తే వారికి రాళ్ళు రువ్వి చంపే శిక్ష (రజ్మ్) విధించబడుతుంది. కాని ఈ శిక్ష విధించటానికి, లైంగిక క్రియ జరుగుతూ ఉండగా ప్రత్యక్షంగా కళ్ళారా చూశామని, సత్యవంతులైన నలుగురు వ్యక్తులు అల్లాహ్ పేరుతో ప్రమాణం చేస్తూ సాక్ష్యం ఇవ్వాలి. కేవలం వృత్తాంతానుమేయ ప్రమాణం సరిపోదు. చూడండి, 24:4.

اللہِ اِنْ كُنْتُمْ تُؤْمِنُوْنَ بِاللّٰهِ وَالْيَوْمِ الْاٰخِرِ ۚ وَلْيَشْهَدْ عَذَابَهُمَا طَآئِفَةٌ مِّنَ الْمُؤْمِنِيْنَ ۝٢

మరియు అంతిమ దినమునందు విశ్వాసముంటే - అల్లాహ్ విధించిన ధర్మ విషయంలో- వారిద్దరి యెడల మీకు జాలి కలుగకూడదు. మరియు వారిద్దరిశిక్షను, విశ్వాసులలో కొందరు చూడాలి.

اَلزَّانِيْ لَا يَنْكِحُ اِلَّا زَانِيَةً اَوْ مُشْرِكَةً ۫ وَّالزَّانِيَةُ لَا يَنْكِحُهَآ اِلَّا زَانٍ اَوْ مُشْرِكٌ ۚ وَحُرِّمَ ذٰلِكَ عَلَى الْمُؤْمِنِيْنَ ۝٣

3. ఒక వ్యభిచారి, ఒక వ్యభిచారిణిని లేక బహుదైవారాధకురాలయిన (ముష్రిక్) స్త్రీని మాత్రమే వివాహమాడుతాడు; మరియు ఒక వ్యభిచారిణిని, ఒక వ్యభిచారుడో లేక ఒక బహుదైవారాధకుడో మాత్రమే వివాహమాడు తాడు. మరియు ఇలాంటి విషయం విశ్వాసుల కొరకు నిషేధించబడింది.[2]

وَالَّذِيْنَ يَرْمُوْنَ الْمُحْصَنٰتِ ثُمَّ لَمْ يَاْتُوْا بِاَرْبَعَةِ شُهَدَآءَ فَاجْلِدُوْهُمْ ثَمٰنِيْنَ جَلْدَةً وَّلَا تَقْبَلُوْا لَهُمْ شَهَادَةً اَبَدًا ۚ وَاُولٰٓئِكَ هُمُ الْفٰسِقُوْنَ ۝٤

4. మరియు ఎవరైనా శీలవతులైన స్త్రీలపై అపనిందమోపిన తరువాత నలుగురు సాక్షులను తీసుకొనిరాలేరో, వారికి ఎనభై కొరడాదెబ్బలు కొట్టండి మరియు వారి సాక్ష్యాన్ని ఎన్నటికీ స్వీకరించకండి. అలాంటి వారు పరమదుష్టులు (ఫాసిఖూన్).[3]

---

2. కొందరు 'స'హాబీ(ర'ది. 'అన్హుమ్)లు చరిత్రహీనులైన స్త్రీలతో వివాహమాడటానికి అనుమతి అడిగినప్పుడు ఈ ఆయత్ అవతరింపజేయబడిందని కొందరువ్యాఖ్యాతల అభిప్రాయం.

ఇక్కడ నికా'హ్: అంటే సాధారణ వివాహంకాదు, లైంగిక సంబంధం. ఒక వ్యభిచారియే ఒక వ్యభిచారిణితో లైంగిక సంబంధం ఉంచుకుంటాడు. అని కొందరు అభిప్రాయపడ్డారు.

మరొకవ్యాఖ్యానం ఏమిటంటే: ప్రతివాడు తనవంటివారినే తన సహవాసులుగా ఎన్నుకుంటాడు. ఇది ఇమామ్ అష్ షౌకాని వ్యాఖ్యానం.

3. ఇక్కడ వ్యభిచార నిర్ధారణకు నలుగురు సాక్షులను - ఎవరైతే లైంగిక క్రియ జరుగు తున్నప్పుడు కళ్ళారా చూశారో - తేవాలి! అని స్పష్టంగా పేర్కొనబడింది. వృత్తాంతానుమేయ ప్రమాణం సరిపోదు. అంటే అక్కడ దొరికిన ఇతర ప్రమాణాలను బట్టి లైంగికక్రియ జరిగి ఉండవచ్చు అని, అంచనావేయడం సరిపోదు. నలుగురు సాక్ష్యులు లైంగికక్రియ జరుగుతూ ఉండగా కళ్ళారా చూశాము, అని సాక్ష్యమిస్తేనే ఈ శిక్షవిధించాలి, లేకుంటే అపనింద మోపిన వానికి 80 కొరడా దెబ్బలు కొట్టాలి మరియు వాని సాక్ష్యం ఎన్నటికీ స్వీకరించరాదు. అల్లాహ్ (సు.తా.) దృష్టిలో అసత్య సాక్ష్యమిచ్చిన వాడు పరమదుష్టుడు.

మరొక విశేషమేమిటంటే, అప్పులలో, హత్యలలో మరియు ఇతర విషయాలలో

إِلَّا الَّذِينَ تَابُوا مِن بَعْدِ ذَٰلِكَ وَأَصْلَحُوا فَإِنَّ اللَّهَ غَفُورٌ رَّحِيمٌ ۝٥

5. కాని అటుపిమ్మట ఎవరైతే పశ్చాత్తాపపడి తమనుతాము సవరించుకుంటారో! నిశ్చయంగా, అలాంటివారి పట్ల అల్లాహ్ క్షమాశీలుడు, అపారకరుణాప్రదాత.

وَالَّذِينَ يَرْمُونَ أَزْوَاجَهُمْ وَلَمْ يَكُن لَّهُمْ شُهَدَاءُ إِلَّا أَنفُسُهُمْ فَشَهَادَةُ أَحَدِهِمْ أَرْبَعُ شَهَادَاتٍ بِاللَّهِ ۙ إِنَّهُ لَمِنَ الصَّادِقِينَ ۝٦

6. మరియు ఎవరైతే, తమ భార్యల మీద అపనిందమోపి, దానికి తాము స్వయమే తప్ప ఇతరులను సాక్షులుగా తేలేరో, వారు తమంతటతామే నాలుగు సార్లు అల్లాహ్‌పై ప్రమాణంచేసి సాక్ష్య మిస్తూ: నిశ్చయంగా, తాను సత్యం పలుకుతున్నాననీ;[4]

وَالْخَامِسَةُ أَنَّ لَعْنَتَ اللَّهِ عَلَيْهِ إِن كَانَ مِنَ الْكَاذِبِينَ ۝٧

7. మరియు ఐదవసారి అతడు ఒకవేళ అసత్యం పలుకుతున్నట్లయితే! నిశ్చయంగా, అల్లాహ్ ఆగ్రహం తనమీద విరుచుకుపడు గాక! అనీ అనాలి.

وَيَدْرَأُ عَنْهَا الْعَذَابَ أَن تَشْهَدَ أَرْبَعَ شَهَادَاتٍ بِاللَّهِ ۙ إِنَّهُ لَمِنَ الْكَاذِبِينَ ۝٨

8. ఇక ఆమె (భార్య) శిక్షను తప్పించుకోవటానికి, నాలుగు సార్లు అల్లాహ్‌పై ప్రమాణం చేస్తూ: నిశ్చయంగా అతడు అబద్ధం చెబుతున్నాడనీ;

وَالْخَامِسَةَ أَنَّ غَضَبَ اللَّهِ عَلَيْهَا إِن كَانَ مِنَ الصَّادِقِينَ ۝٩

9. మరియు అయిదవ సారి ఒకవేళ అతడు సత్యవంతుడైతే! నిశ్చయంగా తన మీద అల్లాహ్ ఆగ్రహం విరుచుకుపడు గాక! అనీ అనాలి.[5]

ఇద్దరుసాక్షులు చాలు. కానీ, శిక్ష గంభీరమైనది, కాబట్టి వ్యభిచార విషయంలో లైంగిక క్రియ జరిగేటప్పుడు, కళ్ళారా చూసినామని అల్లాహ్ పేరట ప్రమాణంచేసి, నలుగురు సాక్ష్యమిస్తేనే శిక్ష విధించాలి. చూడండి, **24:2**.

4. అంటే ఇక్కడ నాల్గు సార్లు అల్లాహ్ పై ప్రమాణం చేసి అనడం, నాలుగు సాక్షులతో సమానం, అని అర్థం.

5. ఈ విధానం షరీయత్‌లో ల'అనున్ అనబడుతుంది. అంటే నిందారోపణను ఖండించటానికి చేసే ప్రమాణం. ఈ విధమైన సాక్ష్యాల తరువాత వారిద్దరి మధ్య విడాకులు జరుగుతాయి.

وَلَوْلَا فَضْلُ اللّٰهِ عَلَيْكُمْ وَرَحْمَتُهٗ وَاَنَّ اللّٰهَ تَوَّابٌ حَكِيْمٌ ﴿١٠﴾

10. మరియు మీపై అల్లాహ్ అనుగ్రహం మరియు ఆయన కరుణయే లేకుంటే! (ఆయన మీ శిక్షను త్వరలోనే తెచ్చేవాడు) మరియు నిశ్చయంగా, అల్లాహ్ పశ్చాత్తాపాన్ని స్వీకరించే వాడు, మహా వివేకవంతుడు.[6]

اِنَّ الَّذِيْنَ جَآءُوْ بِالْاِفْكِ عُصْبَةٌ مِّنْكُمْ ؕ لَا تَحْسَبُوْهُ شَرًّا لَّكُمْ ؕ بَلْ هُوَ خَيْرٌ لَّكُمْ ؕ لِكُلِّ امْرِئٍ مِّنْهُمْ مَّا اكْتَسَبَ مِنَ الْاِثْمِ ۚ وَالَّذِيْ تَوَلّٰى كِبْرَهٗ مِنْهُمْ لَهٗ عَذَابٌ عَظِيْمٌ ﴿١١﴾

11. నిశ్చయంగా, అపనింద మోపేవారు,[7] మీలోనుంచే కొందరున్నారు. అది మీకు హానికరమైనదని భావించకండి. వాస్తవానికి అది మీకు మేలైనదే. వారిలో ప్రతి ఒక్కనికి తాను చేసిన పాపానికి తగిన శిక్ష లభిస్తుంది. మరియు వారిలో (ఈ అపనింద మోపటంలో), పెద్దబాధ్యత వహించినవానికి ఘోరమైన శిక్ష పడుతుంది.

దైవప్రవక్త ('స'అస) కాలంలో ఇటువంటి విషయాలు జరిగినందువల్లనే ఈ ఆయత్‌లు అవతరింపజేయబడ్డాయి.

6. ఇక్కడ అల్లాహ్ (సు.తా.) శిక్ష వెంటనే రాకపోవచ్చు. ఎందుకంటే అల్లాహ్ (సు.తా.) అనంతకరుణామయుడు, పశ్చత్తాపాన్ని అంగీకరించే వాడు మరియు మహా వివేకవంతుడు.

7. బనూ ము'స్'తలిఖ్ యుద్ధం నుండి 5వ హిజ్రీలో తిరిగి మదీనాకు వస్తున్నప్పుడు దైవప్రవక్త ('స'అస) మరియు 'సహాబీలు (ర'ది.'అన్హుమ్) మదీనాకు కొంత దూరముండగా రాత్రి గడపటానికి ఆగుతారు. ఉదయం వారి ప్రయాణం మొదలు పెట్టినప్పుడు, 'ఆయి'షహ్ (ర.'అన్హా)యొక్క అంబారీ (హోదజ్) ఆమె లోపల ఉన్నారనుకొని ఒంటె మీద పెట్టి ప్రయాణం మొదలుపెట్టారు. 'ఆయి'షహ్ (ర.'అన్హా) తమ హారం వెతకటానికి వెళ్ళి ఉంటుంది. ఆమె తిరిగివచ్చే వరకు ఎవ్వరూ లేనిది చూసి అక్కడే కూర్చుంటుంది. అంతలో వెనుక నుండి 'సఫ్వాన్ బిన్ మ'అ'తల్ సులమి (ర'ది.'అ.) వస్తాడు. అతడి పని, వెనుక ఉండి బిడారం వారు ఏమైనా మరచిపోతే దానిని తీసుకొనిరావడమే. అతడు 'ఆయి'షహ్ (ర.'అన్హా)ను చూసి గుర్తుపట్టి, ఆమెను తనఒంటెమీద సవారీచేయించుకొని తాను దానికళ్ళెం (లగాం) పట్టుకొని తీసుకొనివస్తాడు. ఇదిచూసి కపటవిశ్వాసుల నాయకుడు 'అబ్దుల్లాహ్ బిన్ ఉబై అపనింద మోపుతాడు. ఈ విషయం గురించి ఎన్నో 'స'హీహ్ 'హదీస్'లున్నాయి. ఆమెను అపనింద నుండి విముక్తిచేయటానికి, అల్లాహ్ (సు.తా.) ఈ ఆయతులను అవతరింపజేశాడు. కొంతమంది విధేయులైన ముస్లింలు కూడా మునాఫిఖుల ఈ అపనిందకు గురిఅవుతారు. వారిలో 'హస్సాన్, మి'స్'తహ్ బిన్ అసా'స'హ్ మరియు 'హమ్నా బిన్త్ జ'హష్ (ర'ది.'అన్హుమ్)లు కూడా ఉంటారు. దాదాపు ఆ సంఘటన ఒక నెల తరువాత ఈ ఆయతులు (**11-20**) అవతరింపజేయబడ్డాయి.

لَوْلَآ إِذْ سَمِعْتُمُوهُ ظَنَّ ٱلْمُؤْمِنُونَ وَٱلْمُؤْمِنَٰتُ بِأَنفُسِهِمْ خَيْرًا وَقَالُوا۟ هَٰذَآ إِفْكٌ مُّبِينٌ ﴿١٢﴾

12. విశ్వాసులైన పురుషులు మరియు విశ్వాసులైన స్త్రీలు దానిని వినినప్పుడు, తమను గురించి తాము మంచి తలంపు వహించి: "ఇది స్పష్టమైన అపనిందయే!" అని ఎందుకు అనలేదు?[8]

لَّوْلَا جَآءُو عَلَيْهِ بِأَرْبَعَةِ شُهَدَآءَ ۚ فَإِذْ لَمْ يَأْتُوا۟ بِٱلشُّهَدَآءِ فَأُو۟لَٰٓئِكَ عِندَ ٱللَّهِ هُمُ ٱلْكَٰذِبُونَ ﴿١٣﴾

13. మరియు వారు దీనికై నలుగురు సాక్షులను ఎందుకు తీసుకొనిరాలేదు? ఒక వేళ వారు సాక్షులను తీసుకొనిరానప్పుడు, అల్లాహ్‌వద్ద వారే అసత్యవాదులు.

وَلَوْلَا فَضْلُ ٱللَّهِ عَلَيْكُمْ وَرَحْمَتُهُۥ فِى ٱلدُّنْيَا وَٱلْءَاخِرَةِ لَمَسَّكُمْ فِى مَآ أَفَضْتُمْ فِيهِ عَذَابٌ عَظِيمٌ ﴿١٤﴾

14. మరియు ఒకవేళ మీపై అల్లాహ్ అనుగ్రహం మరియు ఆయన కరుణ, ఇహ లోకంలో మరియు పరలోకంలో లేకుంటే - మీరు ఏ విషయాలలో పడిపోయారో, వాటి పర్యవసానంగా - మీపై ఘోరమైన శిక్ష పడి ఉండేది.

إِذْ تَلَقَّوْنَهُۥ بِأَلْسِنَتِكُمْ وَتَقُولُونَ بِأَفْوَاهِكُم مَّا لَيْسَ لَكُم بِهِۦ عِلْمٌ وَتَحْسَبُونَهُۥ هَيِّنًا وَهُوَ عِندَ ٱللَّهِ عَظِيمٌ ﴿١٥﴾

15. అప్పుడు మీరు దానిని (ఆ అపనిందను) మీ నాలుకలతో వ్యాపింపజేస్తూ పోయారు మరియు మీకు తెలియని దానిని మీ నోళ్ళతో పలుకసాగారు మరియు మీరు దానిని చిన్న విషయంగా భావించారు, కాని అల్లాహ్ దగ్గర (దృష్టిలో) అది ఎంతో గొప్ప విషయం (అపరాధం).

وَلَوْلَآ إِذْ سَمِعْتُمُوهُ قُلْتُم مَّا يَكُونُ لَنَآ أَن نَّتَكَلَّمَ بِهَٰذَا سُبْحَٰنَكَ هَٰذَا بُهْتَٰنٌ عَظِيمٌ ﴿١٦﴾

16. మరియు మీరు దానిని విన్నప్పుడు: "ఇలాంటి మాట పలకడం మాకు తగదు, (ఓ మా ప్రభూ!) నీవు సర్వలోపాలకు అతీతుడవు, ఇది గొప్ప నిందారోపణ!" అని ఎందుకు అనలేదు.[9]

---

8. 'ఆయి'షహ్ (ర. 'అన్హా)ను గురించి లేపిన అపనింద కొరకుచూడండి, 'స'హీ'హ్ బు'ఖారీ, పుస్తకం-6 'హదీస్' నం. 274.

9. ఈ మాటలు వ్యాపింపజేసిన వారితో: 'మీరు నలుగురు సాక్షులను ఎందుకు తేలేదు.' అని విశ్వాసులు ఎందుకు ప్రశ్నించలేదు. వారు నలుగురు సాక్షులను తేకుంటే మీరు వారిని అసత్యవాదులని ఎందుకు అనలేదు? ఈ ఆయత్ అవతరింపజేయబడిన తరువాత 'హస్సాన్, మి'స్'తహ్ బిన్-అసా'స'హ్ మరియు 'హమ్న బిన్-జ'హష్ (ర'ది.'అన్హుమ్)లు అపనింద మోపినందుకు శిక్షింపబడ్డారు, (అ'హ్మద్, తిర్మిజీ', అబూ-దావూద్, ఇబ్నె-మాజా).

17. మీరు విశ్వాసులే అయితే, ఇక మీదట ఎన్నటికీ ఇటువంటి చేష్టలు మరల చేయ కూడదని అల్లాహ్ మిమ్మల్ని ఉపదేశిస్తున్నాడు.

يَعِظُكُمُ اللَّهُ أَن تَعُودُوا لِمِثْلِهِ أَبَدًا إِن كُنتُم مُّؤْمِنِينَ ﴿١٧﴾

18. మరియు అల్లాహ్ మీకు స్పష్టమైన ఆయత్‌లను చూపుతున్నాడు. మరియు అల్లాహ్ సర్వజ్ఞుడు, మహావివేకవంతుడు.

وَيُبَيِّنُ اللَّهُ لَكُمُ الْآيَاتِ ۚ وَاللَّهُ عَلِيمٌ حَكِيمٌ ﴿١٨﴾

19. నిశ్చయంగా, ఎవరైతే, విశ్వాస వర్గంలో అశ్లీలత [10] వ్యాపించాలని కోరుతారో, అలాంటి వారికి ఇహలోకంలో మరియు పరలోకంలో కూడా కఠిన శిక్ష పడుతుంది.[11] మరియు అల్లాహ్‌కు అంతా తెలుసు, కాని మీకు తెలియదు.

إِنَّ الَّذِينَ يُحِبُّونَ أَن تَشِيعَ الْفَاحِشَةُ فِي الَّذِينَ آمَنُوا لَهُمْ عَذَابٌ أَلِيمٌ فِي الدُّنْيَا وَالْآخِرَةِ ۚ وَاللَّهُ يَعْلَمُ وَأَنتُمْ لَا تَعْلَمُونَ ﴿١٩﴾

20. మరియు మీ యెడల అల్లాహ్ అనుగ్రహం మరియు ఆయన కరుణయే లేకుంటే (మీరు నాశనమైపోయే వారు); మరియు నిశ్చయంగా, అల్లాహ్ మహా కనికరుడు, అపార కరుణాప్రదాత. (**1/2**)

وَلَوْلَا فَضْلُ اللَّهِ عَلَيْكُمْ وَرَحْمَتُهُ وَأَنَّ اللَّهَ رَءُوفٌ رَّحِيمٌ ﴿٢٠﴾

21. * ఓ విశ్వాసులారా! షైతాన్ అడుగు జాడలలో నడవకండి. మరియు ఎవడు షైతాన్ అడుగుజాడలలో నడుస్తాడో! నిశ్చయంగా, షైతాన్ అతనిని అశ్లీలమైన మరియు అసభ్యకరమైన పనులు చేయటానికి ప్రోత్సహిస్తాడు మరియు మీ యెడల అల్లాహ్ అనుగ్రహం మరియు ఆయన కరుణయే లేకుంటే, మీలో ఒక్కడుకూడా నీతిమంతునిగా ఉండలేడు. కాని అల్లాహ్ తాను కోరిన వానిని నీతిమంతునిగా చేస్తాడు. మరియు అల్లాహ్ సర్వం వినేవాడు సర్వజ్ఞుడు.

يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا لَا تَتَّبِعُوا خُطُوَاتِ الشَّيْطَانِ ۚ وَمَن يَتَّبِعْ خُطُوَاتِ الشَّيْطَانِ فَإِنَّهُ يَأْمُرُ بِالْفَحْشَاءِ وَالْمُنكَرِ ۚ وَلَوْلَا فَضْلُ اللَّهِ عَلَيْكُمْ وَرَحْمَتُهُ مَا زَكَىٰ مِنكُم مِّنْ أَحَدٍ أَبَدًا وَلَٰكِنَّ اللَّهَ يُزَكِّي مَن يَشَاءُ ۗ وَاللَّهُ سَمِيعٌ عَلِيمٌ ﴿٢١﴾

---

10. అల్-ఫాహిషహ్: దుర్నీతి, అశ్లీలత, చెడ్డనడత, నీచకార్యము, అపనింద మొదలైనవి.

11. అంటే **80** కొరడా దెబ్బలు చూడండి, ఆయత్ **24:4**.

22. మరియు మీలో (అల్లాహ్) అను గ్రహం మరియు సమృద్ధిగా (సంపదలు) గలవారు, తమ బంధువులకు, పేదలకు,[12] అల్లాహ్ మార్గంలో వలస (హి'జ్రత్) పోయే వారికి, సహాయం చేయమని ప్రతిజ్ఞ చేయరాదు.[13] వారిని మన్నించాలి, (వారి తప్పులను) ఉపేక్షించాలి. ఏమీ? అల్లాహ్ మీ తప్పులను క్షమించాలని మీరు కోరరా? వాస్తవానికి అల్లాహ్ క్షమాశీలుడు, అపార కరుణాప్రదాత.

وَلَا يَأْتَلِ أُولُوا الْفَضْلِ مِنكُمْ وَالسَّعَةِ أَن يُؤْتُوا
أُولِي الْقُرْبَىٰ وَالْمَسَاكِينَ وَالْمُهَاجِرِينَ فِي سَبِيلِ
اللَّهِ ۖ وَلْيَعْفُوا وَلْيَصْفَحُوا ۗ أَلَا تُحِبُّونَ أَن يَغْفِرَ
اللَّهُ لَكُمْ ۗ وَاللَّهُ غَفُورٌ رَّحِيمٌ ﴿٢٢﴾

23. నిశ్చయంగా, ఎవరైతే శీలవతులు, అమాయకులు అయిన విశ్వాస స్త్రీలపై అపనిందలుమోపుతారో, వారు ఈ లోకంలోనూ మరియు పరలోకంలోనూ శపించబడతారు (బహిష్కరింపబడతారు) మరియు వారికి ఘోరమైన శిక్ష ఉంటుంది.

إِنَّ الَّذِينَ يَرْمُونَ الْمُحْصَنَاتِ الْغَافِلَاتِ الْمُؤْمِنَاتِ
لُعِنُوا فِي الدُّنْيَا وَالْآخِرَةِ وَلَهُمْ عَذَابٌ عَظِيمٌ ﴿٢٣﴾

24. వారి నాలుకలు, వారి చేతులు మరియు వారి కాళ్ళు - వారు చేస్తూ ఉండిన కర్మలను గురించి - వారికి విరుద్ధంగా సాక్ష్యమిచ్చే రోజు!

يَوْمَ تَشْهَدُ عَلَيْهِمْ أَلْسِنَتُهُمْ وَأَيْدِيهِمْ وَأَرْجُلُهُم
بِمَا كَانُوا يَعْمَلُونَ ﴿٢٤﴾

25. ఆ రోజు! అల్లాహ్ వారికి, (వారి కర్మలకు) పూర్తి ప్రతిఫలం ఇస్తాడు. మరియు నిశ్చయంగా, అల్లాహ్! ఆయనే పరమ సత్యమని వారు తెలుసుకుంటారు.

يَوْمَئِذٍ يُوَفِّيهِمُ اللَّهُ دِينَهُمُ الْحَقَّ وَيَعْلَمُونَ
أَنَّ اللَّهَ هُوَ الْحَقُّ الْمُبِينُ ﴿٢٥﴾

---

12. మిస్కీనున్: తన ఆదాయం నిత్యావసరాలకు సరిపోకున్నా ఇతరులను యాచించనివాడు.

13. 'ఆయి'షహ్ (ర.'అన్హా) పై అపనింద మోపిన విశ్వాసులలో ఒకడు మి'స్'తహ్ (ర'ది.'అ.), అబూ-బక్ర్ (ర'ది.'అ.) యొక్క దగ్గరి బంధువు. అబూ-బక్ర్ (ర'ది.'అ.) అతనికి సహాయం చేసేవారు. 'ఆయి'షహ్ (ర.'అన్హా)ను అపనింద నుండి విముక్తి కలిగించే ఆయతులు అవతరింపజేయబడిన తరువాత అబూ-బక్ర్ (ర'ది.'అ.) మి'స్'తహ్ (ర'ది.'అ.)కు ఇక ఎలాంటి సహాయం చేయనని ప్రతిజ్ఞచేస్తారు. అది అల్లాహ్ (సు.తా.)కు నచ్చక ఈ ఆయత్ అవతరింపజేశాడు. అప్పుడు అబూ-బక్ర్ (ర'ది.'అ.) తన ప్రతిజ్ఞకు పరిహారం (కప్ఫారహ్) చెల్లించి మి'స్'తహ్ (ర'ది.'అ.)కు మరల ఆర్థిక సహాయం చేయసాగారు. (ఇబ్నె-కసీ'ర్, ఫ'త్హ్ అల్-ఖదీర్), చూడండి, 13:22.

اَلْخَبِيْثٰتُ لِلْخَبِيْثِيْنَ وَالْخَبِيْثُوْنَ لِلْخَبِيْثٰتِ ۚ وَالطَّيِّبٰتُ
لِلطَّيِّبِيْنَ وَالطَّيِّبُوْنَ لِلطَّيِّبٰتِ ۚ اُولٰٓئِكَ مُبَرَّءُوْنَ
مِمَّا يَقُوْلُوْنَ ؕ لَهُمْ مَّغْفِرَةٌ وَّرِزْقٌ كَرِيْمٌ ﴿٢٦﴾

26. నికృష్టులైన స్త్రీలు నికృష్టులైన పురుషులకు మరియు నికృష్టులైన పురుషులు నికృష్టులైన స్త్రీలకు తగినవారు. మరియు నిర్మల స్త్రీలు నిర్మల పురుషులకు మరియు నిర్మల పురుషులు నిర్మల స్త్రీలకు తగినవారు. వారు (కపటవిశ్వాసులు) మోపే అపనిందలకు వీరు నిర్దోషులు. వీరికి క్షమాపణ మరియు గౌరవప్రదమైన జీవనోపాధి ఉంటాయి.

يٰٓاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوْا لَا تَدْخُلُوْا بُيُوْتًا غَيْرَ بُيُوْتِكُمْ
حَتّٰى تَسْتَاْنِسُوْا وَتُسَلِّمُوْا عَلٰٓى اَهْلِهَا ؕ ذٰلِكُمْ خَيْرٌ لَّكُمْ
لَعَلَّكُمْ تَذَكَّرُوْنَ ﴿٢٧﴾

27. ఓ విశ్వాసులారా! మీ ఇండ్లు తప్ప, ఇతరుల ఇండ్లలోనికి వారి అనుమతిలేకుండా మరియు ఆ ఇంటి వారికి సలామ్ చేయకుండా ప్రవేశించకండి.[14] ఈ పద్ధతే మీకు అతి ఉత్తమమైనది. మీరు ఈ హితోపదేశం జ్ఞాపకం ఉంచుకుంటారని ఆశింపబడుతోంది!

فَاِنْ لَّمْ تَجِدُوْا فِيْهَآ اَحَدًا فَلَا تَدْخُلُوْهَا حَتّٰى يُؤْذَنَ
لَكُمْ ۚ وَاِنْ قِيْلَ لَكُمُ ارْجِعُوْا فَارْجِعُوْا هُوَ اَزْكٰى لَكُمْ ؕ
وَاللّٰهُ بِمَا تَعْمَلُوْنَ عَلِيْمٌ ﴿٢٨﴾

28. మరియు ఒకవేళ మీకు దానిలో (ఆ ఇంటిలో) ఎవ్వరూ కనబడకపోయినా, మీకు అనుమతి ఇవ్వబడనంతవరకు అందులోకి ప్రవేశించకండి. మరియు (అనుమతి ఇవ్వక), మీతో తిరిగిపొమ్మని (ఆ ఇంటి వారు) అంటే! తిరిగి వెళ్ళిపోండి. ఇదే మీకొరకు శ్రేష్ఠమైన పద్ధతి. మరియు మీరు చేసేదంతా అల్లాహ్‌కు బాగా తెలుసు.

لَيْسَ عَلَيْكُمْ جُنَاحٌ اَنْ تَدْخُلُوْا بُيُوْتًا غَيْرَ مَسْكُوْنَةٍ
فِيْهَا مَتَاعٌ لَّكُمْ ؕ وَاللّٰهُ يَعْلَمُ مَا تُبْدُوْنَ وَمَا تَكْتُمُوْنَ ﴿٢٩﴾

29. ఎవ్వరికీ నివాసస్థలం కాకుండా మీకు ప్రయోజనకరమైన వస్తువులున్న ఇండ్లలో ప్రవేశిస్తే, మీపై ఎట్టి దోషంలేదు. మరియు మీరు వ్యక్తపరిచేది మరియు మీరు దాచేది అంతా అల్లాహ్‌కు బాగా తెలుసు.

---

14. దైవప్రవక్త ('స'అస) ఏ ఇంటికి వెళ్ళినా మొదట సలాం చేసేవారు. తరువాత ప్రవేశించటానికి, ద్వారపు ఒకప్రక్కకు నిలబడి అనుమతి అడిగేవారు. మూడుసార్లు అనుమతి అడిగిన తరువాత కూడా జవాబు రాకుంటే మరలిపోయే వారు. ('స.బుఖా'రీ). 'ఎవరు?' అని లోపల ఉన్నవారు ప్రశ్నిస్తే బయట ఉన్నవారు తమపేరు తెలపాలి. ('స. బుఖా'రీ).

30. విశ్వసించిన పురుషులతో, వారి చూపులను క్రిందికి పెట్టుకోమని మరియు వారి మర్మాంగాలను కాపాడుకోమని చెప్పు.[15] ఇది వారికి ఎంతో శ్రేష్ఠమైనది. నిశ్చయంగా అల్లాహ్, వారి చేష్టలను బాగా ఎరుగును.

قُلْ لِّلْمُؤْمِنِيْنَ يَغُضُّوْا مِنْ اَبْصَارِهِمْ وَيَحْفَظُوْا
فُرُوْجَهُمْ ۗ ذٰلِكَ اَزْكٰى لَهُمْ ۗ اِنَّ اللّٰهَ خَبِيْرٌۢ بِمَا
يَصْنَعُوْنَ ﴿٣٠﴾

31. మరియు విశ్వసించిన స్త్రీలతో కూడా వారి చూపులను క్రిందికి పెట్టుకోమని మరియు వారి మర్మాంగాలను కాపాడుకోమని చెప్పు. మరియు వారి అలంకరణను ప్రదర్శించవద్దని చెప్పు - (దానంతట అదే) ప్రదర్శనమయ్యేది తప్ప. వారిని, తమ తలమీది దుప్పటిని రొమ్ముల వరకు కప్పుకోమని చెప్పు. వారు తమ అలంకారాన్ని తమ భర్తలకు, తమ తండ్రులకు, తమ భర్తలతండ్రులకు, తమ కుమారులకు, తమ భర్తల కుమారులకు, తమ సోదరులకు, తమ సోదరుల కుమారులకు, తమ సోదరీమణుల కుమారులకు, తమ (తోటి) స్త్రీలకు, తమ బానిసస్త్రీలకు, లేక కామ ఇచ్ఛలేని మగసేవకులకు, లేక స్త్రీల గుప్త అంగాలను గురించి తెలియని బాలురకు తప్ప, ఇతరులముందు ప్రదర్శించకూడదని మరియు కనబడ కుండా ఉన్న తమ అలంకారం తెలియ బడేటట్లుగా, వారు తమ పాదాలను నేలపై కొడుతూ నడవకూడదని చెప్పు. మరియు ఓ విశ్వాసులారా! మీరందరూ కలసి అల్లాహ్‌ను క్షమాపణకై వేడుకుంటే, మీరు సాఫల్యం పొందవచ్చు!

وَقُلْ لِّلْمُؤْمِنٰتِ يَغْضُضْنَ مِنْ اَبْصَارِهِنَّ وَيَحْفَظْنَ
فُرُوْجَهُنَّ وَلَا يُبْدِيْنَ زِيْنَتَهُنَّ اِلَّا مَا ظَهَرَ مِنْهَا
وَلْيَضْرِبْنَ بِخُمُرِهِنَّ عَلٰى جُيُوْبِهِنَّ ۖ وَلَا يُبْدِيْنَ
زِيْنَتَهُنَّ اِلَّا لِبُعُوْلَتِهِنَّ اَوْ اٰبَآئِهِنَّ اَوْ اٰبَآءِ بُعُوْلَتِهِنَّ اَوْ
اَبْنَآئِهِنَّ اَوْ اَبْنَآءِ بُعُوْلَتِهِنَّ اَوْ اِخْوَانِهِنَّ اَوْ بَنِيْٓ
اِخْوَانِهِنَّ اَوْ بَنِيْٓ اَخَوٰتِهِنَّ اَوْ نِسَآئِهِنَّ اَوْ مَا مَلَكَتْ
اَيْمَانُهُنَّ اَوِ التّٰبِعِيْنَ غَيْرِ اُولِى الْاِرْبَةِ مِنَ الرِّجَالِ
اَوِ الطِّفْلِ الَّذِيْنَ لَمْ يَظْهَرُوْا عَلٰى عَوْرٰتِ النِّسَآءِ ۖ
وَلَا يَضْرِبْنَ بِاَرْجُلِهِنَّ لِيُعْلَمَ مَا يُخْفِيْنَ مِنْ
زِيْنَتِهِنَّ ۗ وَتُوْبُوْٓا اِلَى اللّٰهِ جَمِيْعًا اَيُّهَ الْمُؤْمِنُوْنَ لَعَلَّكُمْ
تُفْلِحُوْنَ ﴿٣١﴾

---

15. చూడండి, **23:5-6**, అంటే పురుషులు తమ చూపులను అదుపులో ఉంచుకోవాలి. చూడదగని విషయాల నుండి చూపులను మరల్చుకోవాలి. అంటే పురుషులు అన్య స్త్రీలను చూడటం, ఇతరుల ఆచ్ఛాదనీయ అవయవాలను చూడటం, అసభ్య దృశ్యాలపై చూపును నిలపటం తగదు, అని అర్థం. ఇంకా చూడండి, మత్తయి (Mathew), **5:27-29**.

وَأَنكِحُوا الْأَيَامَىٰ مِنكُمْ وَالصَّالِحِينَ مِنْ عِبَادِكُمْ وَإِمَائِكُمْ ۚ إِن يَكُونُوا فُقَرَاءَ يُغْنِهِمُ اللَّهُ مِن فَضْلِهِ ۗ وَاللَّهُ وَاسِعٌ عَلِيمٌ ﴿٣٢﴾

32. మీలోని పెండ్లికాని వారికి మరియు శీలవతులైన మీ బానిస పురుషులు మరియు బానిస స్త్రీలకు వివాహాలు చేయించండి.[16] ఒక వేళ వారు పేదవారయితే, అల్లాహ్ తన అను గ్రహంతో వారిని సంపన్నులుగా చేయ వచ్చు! మరియు అల్లాహ్ సర్వవ్యాప్తి, సర్వజ్ఞుడు.

وَلْيَسْتَعْفِفِ الَّذِينَ لَا يَجِدُونَ نِكَاحًا حَتَّىٰ يُغْنِيَهُمُ اللَّهُ مِن فَضْلِهِ ۗ وَالَّذِينَ يَبْتَغُونَ الْكِتَابَ مِمَّا مَلَكَتْ أَيْمَانُكُمْ فَكَاتِبُوهُمْ إِنْ عَلِمْتُمْ فِيهِمْ خَيْرًا ۖ وَآتُوهُم مِّن مَّالِ اللَّهِ الَّذِي آتَاكُمْ ۚ وَلَا تُكْرِهُوا فَتَيَاتِكُمْ عَلَى الْبِغَاءِ إِنْ أَرَدْنَ تَحَصُّنًا لِّتَبْتَغُوا عَرَضَ الْحَيَاةِ الدُّنْيَا ۚ وَمَن يُكْرِههُّنَّ فَإِنَّ اللَّهَ مِن بَعْدِ إِكْرَاهِهِنَّ غَفُورٌ رَّحِيمٌ ﴿٣٣﴾

33. ఎవరికైతే, పెండ్లి చేసుకొనే శక్తి లేదో వారు, అల్లాహ్ తన అనుగ్రహంతో వారిని ధనవంతులుగా చేసేవరకు శీలశుద్ధతను పాటించాలి.[17] మరియు మీ బానిసలలో ఎవరైనా స్వేచ్ఛాపత్రం వ్రాయించుకోగోరితే వారియందు మీకు మంచితనం కనబడితే, వారికి స్వేచ్ఛా పత్రం వ్రాసిఇవ్వండి.[18] అల్లాహ్ మీకు ఇచ్చిన ధనంనుండి వారికి కూడా కొంత ఇవ్వండి. మీరు ఇహలోక ప్రయోజనాల నిమిత్తం, మీ బానిస స్త్రీలు శీలవతులుగా ఉండగోరితే, వారిని వ్యభిచారానికి బలవంతపెట్టకండి.[19] ఎవరైనా వారిని బలవంతపెడితే! నిశ్చయంగా అల్లాహ్ వారిని (ఆ బానిస స్త్రీలను) బలాత్కారం తరువాత క్షమించేవాడు, అపార కరుణాప్రదాత.

---

16. అ'యామా, అయ్యిమున్ (ఏ.వ.): అంటే, కన్య, విధవ, విడాకురాలు మూడు రకాల స్త్రీలు మరియు భార్యలేని పురుషుడు కూడా, దైవప్రవక్త('స'అస) ప్రవచనం: ''ఎవడైతే నా సున్నత్‌నుతిరస్కరిస్తాడో వాడు నావాడుకాడు!'' ('స'హీ'హ్ బు'ఖారీ **5063**, ముస్లిం **1023**).

17. ఇలాంటి వారు నఫిల్ ఉపవాసాలు ఉండాలి. దానివల్ల వారు తమ మనస్సులను అదుపులో ఉంచుకోగలరు, ('స'హీ'హ్ బు'ఖారీ).

18. మీ బానిసలు స్వేచ్ఛగోరి - మీరు వారితో వారి స్వేచ్ఛకొరకు కుదుర్చుకున్న - మీ సొమ్మును కొంతకాలంలో ఇవ్వటానికి ఒప్పుకుంటే! దానిని ఒక పత్రం మీద వ్రాయించుకొని వారికి స్వేచ్ఛనివ్వండి. అంటే ఇస్లాం బానిసత్వాన్ని నిర్మూలించటానికి మొదట నుండియే పాటుపడుతున్నది. చూడండి, **9:60**. 'జకాత్ డబ్బును, బానిసల స్వేచ్ఛకొరకు ఉపయోగించండని ఆజ్ఞ ఉంది.

19. ఇస్లాంకు పూర్వం, ప్రజలు తమ బానిస స్త్రీలతో వ్యభిచారం చేయించి ఆ సొమ్ము తినేవారు. ఇది ఇస్లాంలో నిషేధించబడింది.

34. మరియు వాస్తవానికి, మేము మీ వద్దకు స్పష్టమైన సూచనలను, మీకు పూర్వం గతించిన వారి ఉదాహరణలను మరియు దైవభీతి గలవారికి బోధనలను (ఉపదేశాలను) అవతరింపజేశాము. (**5/8**)

وَلَقَدْ أَنزَلْنَآ إِلَيْكُمْ ءَايَٰتٍ مُّبَيِّنَٰتٍ وَمَثَلًا مِّنَ ٱلَّذِينَ خَلَوْا۟ مِن قَبْلِكُمْ وَمَوْعِظَةً لِّلْمُتَّقِينَ ﴿٣٤﴾

35. * అల్లాహ్ ఆకాశాలకూ మరియు భూమికీ జ్యోతి![20] ఆయన జ్యోతిని, గూటిలోని దీపంతో పోల్చవచ్చు! ఆ దీపం చుట్టూ గాజు ఉంది. ఆ గాజు ఒక నక్షత్రంవలే ప్రకాశిస్తున్నది. అదొక పావనమైన జైతూన్ వృక్షం (నూనె)తో వెలిగించబడుతున్నది, అది (ఆ వృక్షం) తూర్పుకు గానీ, పడమరకు గానీ చెందినది కాదు. దానినూనె అగ్ని అంటకున్నా మండుతూనే ఉంటుంది.వెలుగు మీద వెలుగు! అల్లాహ్ తన వెలుగు వైపునకు తనకు ఇష్టమైన వారికి మార్గదర్శకత్వం చేస్తాడు. అల్లాహ్ ఉదాహరణలద్వారా ప్రజలకు బోధిస్తాడు. మరియు అల్లాహ్‌కు ప్రతివిషయం గురించి బాగా తెలుసు.

ٱللَّهُ نُورُ ٱلسَّمَٰوَٰتِ وَٱلْأَرْضِ ۚ مَثَلُ نُورِهِۦ كَمِشْكَوٰةٍ فِيهَا مِصْبَاحٌ ۖ ٱلْمِصْبَاحُ فِى زُجَاجَةٍ ۖ ٱلزُّجَاجَةُ كَأَنَّهَا كَوْكَبٌ دُرِّىٌّ يُوقَدُ مِن شَجَرَةٍ مُّبَٰرَكَةٍ زَيْتُونَةٍ لَّا شَرْقِيَّةٍ وَلَا غَرْبِيَّةٍ يَكَادُ زَيْتُهَا يُضِىٓءُ وَلَوْ لَمْ تَمْسَسْهُ نَارٌ ۚ نُّورٌ عَلَىٰ نُورٍ ۗ يَهْدِى ٱللَّهُ لِنُورِهِۦ مَن يَشَآءُ ۚ وَيَضْرِبُ ٱللَّهُ ٱلْأَمْثَٰلَ لِلنَّاسِ ۗ وَٱللَّهُ بِكُلِّ شَىْءٍ عَلِيمٌ ﴿٣٥﴾

36. అల్లాహ్ ఏ ఇండ్లను (మస్జిద్‌లను) లేపి, వాటిలో ఆయన నామాన్ని స్మరించమని సెలవిచ్చాడో, అందులో వారు, ఆయన పవిత్రతను ఉదయం మరియు సాయంత్రం స్తుతిస్తూ ఉంటారు.[21]

فِى بُيُوتٍ أَذِنَ ٱللَّهُ أَن تُرْفَعَ وَيُذْكَرَ فِيهَا ٱسْمُهُۥ يُسَبِّحُ لَهُۥ فِيهَا بِٱلْغُدُوِّ وَٱلْءَاصَالِ ﴿٣٦﴾

---

20. అన్-నూరు (**93**): ***Light,*** *జ్యోతి.* He, by whose light the obscure in perception sees, and by whose guidance the erring is directed aright. Or the Manifest by whom is every manifestation. the Light, కాంతికి నిలయమైనవాడు. ఆకాశాలలో మరియు భూమిలో నున్న వారికి మార్గదర్శకత్వం చేయగలవాడు, వెలుగు చూపగలవాడు కేవలం అల్లాహ్ (సు.తా.) మాత్రమే!

21. చూడండి, **72:18**.

رِجَالٌ لَّا تُلْهِيهِمْ تِجَارَةٌ وَّلَا بَيْعٌ عَن ذِكْرِ اللَّهِ وَإِقَامِ الصَّلٰوةِ وَإِيتَآءِ الزَّكٰوةِ يَخَافُونَ يَوْمًا تَتَقَلَّبُ فِيهِ الْقُلُوبُ وَالْأَبْصَارُ ﴿٣٧﴾

37. ప్రజలలో కొందరిని వారి వ్యాపారం గానీ మరియు క్రయ విక్రయాలు గానీ అల్లాహ్ స్మరణ నుండీ, నమా'జ్ స్థాపించడం నుండీ మరియు విధిదానం ('జకాత్) ఇవ్వడం నుండీ తప్పించలేవు. హృదయాలు మరియు కనుగ్రుడ్లు గిరగిర తిరిగిపోయే, ఆ దినమును గురించి, వారు భయపడుతూ ఉంటారు.[22]

لِيَجْزِيَهُمُ اللَّهُ أَحْسَنَ مَا عَمِلُوا وَيَزِيدَهُم مِّن فَضْلِهِ ۗ وَاللَّهُ يَرْزُقُ مَن يَشَآءُ بِغَيْرِ حِسَابٍ ﴿٣٨﴾

38. వారు ఇలా చేయటం, అల్లాహ్ వారికి వారి మంచిపనుల కొరకు ప్రతిఫల మివ్వటానికి; మరియు తన అనుగ్రహాలను వారిపై అధికం చేయటానికి. మరియు అల్లాహ్ తాను కోరిన వారికి లెక్కలేనంత జీవనోపాధిని ప్రసాదిస్తాడు.

وَالَّذِينَ كَفَرُوا أَعْمَالُهُمْ كَسَرَابٍ بِقِيعَةٍ يَحْسَبُهُ الظَّمْآنُ مَآءً حَتَّىٰ إِذَا جَآءَهُ لَمْ يَجِدْهُ شَيْئًا وَّوَجَدَ اللَّهَ عِندَهُ فَوَفَّاهُ حِسَابَهُ ۗ وَاللَّهُ سَرِيعُ الْحِسَابِ ﴿٣٩﴾

39. ఇక సత్యాన్ని తిరస్కరించిన వారి కర్మలను ఎడారిలోని ఎండమావితో పోల్చవచ్చు. దప్పికగొన్న వాడు దానిని నీరుగా భావించి దాని వద్దకు చేరి, చివరికి ఏమీ పొందలేక అక్కడ అల్లాహ్‌ను పొందుతాడు. అప్పుడు ఆయన అతని లెక్కను పూర్తిగా తీర్చుతాడు. మరియు అల్లాహ్ లెక్క తీర్చటంలో అతి శీఘ్రుడు.[23]

أَوْ كَظُلُمَاتٍ فِي بَحْرٍ لُّجِّيٍّ يَغْشَاهُ مَوْجٌ مِّن فَوْقِهِ مَوْجٌ مِّن فَوْقِهِ سَحَابٌ ۚ ظُلُمَاتٌ بَعْضُهَا فَوْقَ بَعْضٍ ۚ إِذَا أَخْرَجَ يَدَهُ لَمْ يَكَدْ يَرَاهَا ۗ وَمَن لَّمْ يَجْعَلِ اللَّهُ لَهُ نُورًا فَمَا لَهُ مِن نُّورٍ ﴿٤٠﴾

40. లేక (సత్యతిరస్కారుల పరిస్థితి) చాల లోతుగల సముద్రంలోని చీకట్లవలె ఉంటుంది. దానిపై ఒక గొప్పఅల క్రమ్ము కొని ఉంటుంది. దానిపై మరొక గొప్పఅల, దానిపై మేఘాలు. చీకట్లు ఒకదానిపై నొకటి క్రమ్ముకొని ఉంటాయి. అపుడు ఎవడైనా తనచేతిని (చూడాలని) చాచితే, వాడు దానిని చూడలేడు. మరియు ఎవనికైతే అల్లాహ్ వెలుగు నివ్వడో, అతనికి ఏ మాత్రం వెలుగు దొరకదు.[24]

---

22. చూడండి, **40:18.**

23. అంటే సత్యతిరస్కారుడు ఎన్ని మంచిపనులు, సత్కార్యాలు చేసినా అవి పరలోకంలో ఎండమావులుగా అదృశ్యమైపోతాయి. అంటే అతనికి వాటి నుండి ఎట్టి పుణ్యఫలితం లభించదు. అతడు నరకంలో చేరిపోతాడు.

24. సత్యతిరస్కారులను సముద్రపులోతులలో చీకట్లలో ఉన్నవాటితో పోల్చబడింది. అంటే

أَلَمْ تَرَ أَنَّ ٱللَّهَ يُسَبِّحُ لَهُۥ مَن فِى ٱلسَّمَٰوَٰتِ وَٱلْأَرْضِ وَٱلطَّيْرُ صَٰٓفَّٰتٍۢ ۖ كُلٌّ قَدْ عَلِمَ صَلَاتَهُۥ وَتَسْبِيحَهُۥ ۗ وَٱللَّهُ عَلِيمٌۢ بِمَا يَفْعَلُونَ ﴿٤١﴾

41. ఏమీ? నీకుతెలియదా (చూడటం లేదా)? నిశ్చయంగా, భూమ్యాకాశాలలో ఉన్న సర్వమూ మరియు రెక్కలు విప్పి ఎగిరే పక్షులు సైతం అల్లాహ్‌పవిత్రతను కొనియాడుతూ ఉంటాయని? వాస్తవానికి ప్రతిదానికి తన నమా`జ్ మరియు స్తోత్రం చేసే పద్ధతి తెలుసు.[25] మరియు అవి చేసేదంతా అల్లాహ్‌కు బాగా తెలుసు.[26]

وَلِلَّهِ مُلْكُ ٱلسَّمَٰوَٰتِ وَٱلْأَرْضِ ۖ وَإِلَى ٱللَّهِ ٱلْمَصِيرُ ﴿٤٢﴾

42. మరియు భూమ్యాకాశాల మీద సర్వాధిపత్యం అల్లాహ్‌దే! మరియు అల్లాహ్ వైపునకే (అందరికీ) మరలి పోవలసి ఉంది.

أَلَمْ تَرَ أَنَّ ٱللَّهَ يُزْجِى سَحَابًا ثُمَّ يُؤَلِّفُ بَيْنَهُۥ ثُمَّ يَجْعَلُهُۥ رُكَامًا فَتَرَى ٱلْوَدْقَ يَخْرُجُ مِنْ خِلَٰلِهِۦ وَيُنَزِّلُ مِنَ ٱلسَّمَآءِ مِن جِبَالٍ فِيهَا مِنۢ بَرَدٍ فَيُصِيبُ بِهِۦ مَن يَشَآءُ وَيَصْرِفُهُۥ عَن مَّن يَشَآءُ ۖ يَكَادُ سَنَا بَرْقِهِۦ يَذْهَبُ بِٱلْأَبْصَٰرِ ﴿٤٣﴾

43. ఏమీ? నీకు తెలియదా (చూడటం లేదా)? నిశ్చయంగా అల్లాహ్‌యే మేఘాలను మెల్లమెల్లగా నడుపుతూ, వాటిని ఒక దానితో ఒకటి కలుపుతాడని, ఆ తరువాత వాటిని ప్రోగు చేస్తాడని! ఆ పిదప వాటినుండి వర్షాన్ని కురిపించేది నీవు చూస్తున్నావు కదా! మరియు ఆయనే ఆకాశంలో ఉన్న కొండల వంటి (మేఘాల) నుండి వడగండ్ల చల్లని (వర్షాన్ని) తాను కోరిన వారిపై కురిపిస్తాడు. మరియు తానుకోరిన వారిని వాటినుండి తప్పిస్తాడు. వాటి

సత్యతిరస్కారుడు అంధకారంలో మునిగి ఉన్నాడు. అవి వానిని విశ్వాసపు వెలుగులోనికి రానివ్వవు. పరలోకంలో కూడా వాడు నరకపు అంధకారంలో ఉంటాడు.

వెలుగు సముద్రపు లోతులోకి చేరలేదు. ఎందుకంటే వెలుగులో ఇమిడి ఉన్న ఏడు రంగులు ఒకదాని తరువాత ఒకటి, సముద్రపు తలాలలోనికి వెలుగు పోయేటప్పుడు పీల్చుకో బడతాయి. కాబట్టి సముద్రపు లోపటి భాగంలో చీకటి ఉంటుందని సైంటిస్టులు ఇప్పుడిప్పుడే తెలుసుకున్నారు. కానిఇదిదివ్యఖుర్ఆన్‌లో**1400**వందలసంవత్సరాల ముందే వ్రాయ బడింది.

25. అంటే ప్రతి దానికి అల్లాహ్ (సు.తా.) యొక్క స్తోత్రం (ప్రార్థన) ఏ విధంగా చేయాలో తెలుసు. భూమ్యాకాశాలలో ఉన్న ప్రతివస్తువు అల్లాహ్ (సు.తా.) స్తోత్రం చేయడమనేది కూడా అల్లాహ్ (సు.తా.) ఘనతలలో ఒకటి. ఏవిధంగానైతే వాటిని సృష్టించడం కూడా కేవలం ఆయన (సు.తా.) ఘనతలలో ఒకటో! చూడండి, **17:44**.

26. విచక్షణాశక్తి లేని ప్రతివస్తువు కూడా అల్లాహ్ (సు.తా.) స్తోత్రం చేస్తుంది. అలాంటప్పుడు ఈ విచక్షణాశక్తి గల జిన్నాతులు మరియు మానవులు అల్లాహ్ (సు.తా.) స్తోత్రం చేయ కుంటే వారు ఆయన శిక్షకు అర్హులు కాగూడదా?

పిడుగు యొక్క మెరుపు కంటి చూపులను దాదాపు హరించేలా ఉంటుంది.

يُقَلِّبُ اللّٰهُ الَّيۡلَ وَالنَّهَارَ‌ؕ اِنَّ فِىۡ ذٰ لِكَ لَعِبۡرَةً لِّاُولِى
الۡاَبۡصَارِ‏ ﴿۴۴﴾

44. అల్లాహ్‌యే రేయింబవళ్ళను మార్చుతున్నాడు. నిశ్చయంగా, కన్నులు గలవారికి ఇందులో గుణపాఠం ఉంది.

وَاللّٰهُ خَلَقَ كُلَّ دَآ بَّةٍ مِّنۡ مَّآءٍ‌ ۚ فَمِنۡهُمۡ مَّنۡ يَّمۡشِىۡ عَلٰى
بَطۡنِهٖ‌ ۚ وَمِنۡهُمۡ مَّنۡ يَّمۡشِىۡ عَلٰى رِجۡلَيۡنِ‌ ۚ وَمِنۡهُمۡ مَّنۡ يَّمۡشِىۡ
عَلٰٓى اَرۡبَعٍ‌ ؕ يَخۡلُقُ اللّٰهُ مَا يَشَآءُ‌ ؕ اِنَّ اللّٰهَ عَلٰى كُلِّ شَىۡءٍ
قَدِيۡرٌ‏ ﴿۴۵﴾

45. మరియు అల్లాహ్ ప్రతి ప్రాణిని నీటి నుండి సృష్టించాడు.[27] వాటిలో కొన్ని తమ కడుపుమీద ప్రాకేవి ఉన్నాయి మరియు వాటిలో కొన్ని రెండు కాళ్ళమీద నడిచేవి ఉన్నాయి మరియు వాటిలో మరికొన్ని నాలుగు (కాళ్ళ) మీద నడిచేవి ఉన్నాయి. అల్లాహ్ తాను కోరిన దానిని సృష్టిస్తాడు. నిశ్చయంగా, అల్లాహ్ ప్రతిదీ చేయగల సమర్థుడు.

لَـقَدۡ اَنۡزَلۡنَاۤ اٰيٰتٍ مُّبَيِّنٰتٍ‌ ؕ وَاللّٰهُ يَهۡدِىۡ مَنۡ يَّشَآءُ
اِلٰى صِرَاطٍ مُّسۡتَقِيۡمٍ‏ ﴿۴۶﴾

46. వాస్తవంగా! మేము సుస్పష్టమైన సూచనలను (ఆయాత్‌లను) అవతరింపజేశాము.[28] మరియు అల్లాహ్ తానుకోరిన వానికి ఋజుమార్గంవైపునకు మార్గదర్శకత్వం చేస్తాడు.

وَيَقُوۡلُوۡنَ اٰمَنَّا بِاللّٰهِ وَبِالرَّسُوۡلِ وَاَطَعۡنَا ثُمَّ
يَتَوَلّٰى فَرِيۡقٌ مِّنۡهُمۡ مِّنۡۢ بَعۡدِ ذٰ لِكَ‌ ؕ وَمَاۤ اُولٰٓـئِكَ
بِالۡمُؤۡمِنِيۡنَ‏ ﴿۴۷﴾

47. వారు (కపటవిశ్వాసులు) అంటారు: "మేము అల్లాహ్‌ను మరియు సందేశహరుణ్ణి విశ్వసించాము మరియు విధేయులమయ్యాము." కాని దాని తరువాత వారిలో ఒక వర్గం వారు వెనుదిరిగిపోతారు. మరియు అలాంటి వారు విశ్వసించినవారు కారు.

وَاِذَا دُعُوۡۤا اِلَى اللّٰهِ وَرَسُوۡلِهٖ لِيَحۡكُمَ بَيۡنَهُمۡ اِذَا
فَرِيۡقٌ مِّنۡهُمۡ مُّعۡرِضُوۡنَ‏ ﴿۴۸﴾

48. మరియు వారి మధ్య తీర్పు చేయటానికి, వారిని అల్లాహ్ మరియు ఆయన సందేశహరుని వద్దకు పిలిచినప్పుడు, వారిలోని ఒక వర్గం వారు ముఖం త్రిప్పుకుంటారు.

---

27. అంటే సర్వజీవరాసి, అంటే జీవం ఉండి చలించేది. చూడండి, **21:30**.

28. అంటే ఖుర్ఆన్ చూడండి, **6:38**.

49. మరియు ఒకవేళ తీర్పు (సత్యం), వారికి అనుకూలమైనదిగా ఉంటే, వారు వినమ్రతతో దానిని స్వీకరిస్తారు.[29]

وَاِنْ يَّكُنْ لَّهُمُ الْحَقُّ يَاْتُوْٓا اِلَيْهِ مُذْعِنِيْنَ ﴿٤٩﴾

50. ఏమీ? వారి హృదయాలలో రోగముందా? లేక వారు సందేహంలో పడిపోయారా? లేక అల్లాహ్ మరియు ఆయన సందేశహరుడు తమకు న్యాయంచేయరని వారికి భయమా? అలాకాదు! అసలు వారే అన్యాయపరులు.

اَفِيْ قُلُوْبِهِمْ مَّرَضٌ اَمِ ارْتَابُوْٓا اَمْ يَخَافُوْنَ اَنْ
يَّحِيْفَ اللّٰهُ عَلَيْهِمْ وَرَسُوْلُهٗ ؕ بَلْ اُولٰٓئِكَ هُمُ الظّٰلِمُوْنَ ﴿٥٠﴾

51. కాని వాస్తవానికి ఒకవేళ విశ్వాసులను, వారిమధ్య తీర్పు చేయటానికి అల్లాహ్ మరియు ఆయన సందేశహరుని వద్దకు పిలిచినప్పుడు, వారి పలుకులు కేవలం ఇలాగే ఉంటాయి: "మేము విన్నాము మరియు విధేయత చూపాము." మరియు ఇలాంటి వారే సాఫల్యం పొందేవారు.

اِنَّمَا كَانَ قَوْلَ الْمُؤْمِنِيْنَ اِذَا دُعُوْٓا اِلَى اللّٰهِ وَرَسُوْلِهٖ
لِيَحْكُمَ بَيْنَهُمْ اَنْ يَّقُوْلُوْا سَمِعْنَا وَاَطَعْنَا ؕ وَاُولٰٓئِكَ
هُمُ الْمُفْلِحُوْنَ ﴿٥١﴾

52. మరియు అల్లాహ్‌కు మరియు ఆయన సందేశహరునికి విధేయత చూపేవారు మరియు అల్లాహ్‌కు భయపడి, ఆయన యందు భయభక్తులు కలిగి ఉండే వారు, ఇలాంటి వారే సాఫల్యం (విజయం) పొందేవారు. (3/4)

وَمَنْ يُّطِعِ اللّٰهَ وَرَسُوْلَهٗ وَيَخْشَ اللّٰهَ وَيَتَّقْهِ
فَاُولٰٓئِكَ هُمُ الْفَآئِزُوْنَ ﴿٥٢﴾

53. * మరియు నీవు ఒకవేళ ఆజ్ఞాపిస్తే, అంతా వదలి తప్పక బయలుదేరగలమని వారు (ఆ కపటవిశ్వాసులు) అల్లాహ్ పేరుతో గట్టి ప్రమాణాలుచేస్తారు. వారితో అను: "ప్రమాణాలు చేయకండి; మీ విధేయత తెలిసిందే. నిశ్చయంగా, మీరు చేసేదంతా అల్లాహ్‌కు బాగా తెలుసు!"

وَاَقْسَمُوْا بِاللّٰهِ جَهْدَ اَيْمَانِهِمْ لَئِنْ اَمَرْتَهُمْ
لَيَخْرُجُنَّ ؕ قُلْ لَّا تُقْسِمُوْا ۚ طَاعَةٌ مَّعْرُوْفَةٌ ؕ
اِنَّ اللّٰهَ خَبِيْرٌۢ بِمَا تَعْمَلُوْنَ ﴿٥٣﴾

---

29. చూడండి, 4:60-61.

قُلْ أَطِيعُوا اللَّهَ وَأَطِيعُوا الرَّسُولَ ۖ فَإِن تَوَلَّوْا
فَإِنَّمَا عَلَيْهِ مَا حُمِّلَ وَعَلَيْكُم مَّا حُمِّلْتُمْ ۖ وَإِن
تُطِيعُوهُ تَهْتَدُوا ۚ وَمَا عَلَى الرَّسُولِ إِلَّا الْبَلَاغُ
الْمُبِينُ ﴿٥٤﴾

54. వారితో అను: "అల్లాహ్‌కు విధేయులై ఉండండి మరియు సందేశహరుణ్ణి అనుసరించండి. కాని ఒకవేళ మీరు మరలిపోతే, అతనిపై (ప్రవక్తపై) విధించబడిన దాని బాధ్యత అతనిది;[30] మరియు మీపై విధించ బడినదాని బాధ్యత మీది.[31] మీరు అతనిని (ప్రవక్తను) అనుసరిస్తే మార్గదర్శకత్వం పొందుతారు. మరియు సందేశహరునిబాధ్యతకేవలంస్పష్టంగా సందేశాన్ని అందజేయటం మాత్రమే."[32]

وَعَدَ اللَّهُ الَّذِينَ آمَنُوا مِنكُمْ وَعَمِلُوا الصَّالِحَاتِ
لَيَسْتَخْلِفَنَّهُمْ فِي الْأَرْضِ كَمَا اسْتَخْلَفَ الَّذِينَ مِن
قَبْلِهِمْ وَلَيُمَكِّنَنَّ لَهُمْ دِينَهُمُ الَّذِي ارْتَضَىٰ لَهُمْ
وَلَيُبَدِّلَنَّهُم مِّن بَعْدِ خَوْفِهِمْ أَمْنًا ۚ يَعْبُدُونَنِي
لَا يُشْرِكُونَ بِي شَيْئًا ۚ وَمَن كَفَرَ بَعْدَ ذَٰلِكَ فَأُولَٰئِكَ
هُمُ الْفَاسِقُونَ ﴿٥٥﴾

55. మరియు మీలో విశ్వసించి సత్కార్యాలు చేసేవారితో: వారికి పూర్వం వారిని భూమికి ఉత్తరాధికారులుగా చేసినట్లు, వారిని కూడా ఉత్తరాధికారులుగా చేస్తానని; మరియు వారికొరకు తాను సమ్మతించిన ధర్మాన్ని (ఇస్లాంను) స్థిరపరుస్తానని; మరియు వారి పూర్వపు భయస్థితిని వారికొరకు శాంతిస్థితిగా మార్చుతానని, అల్లాహ్ వాగ్దానం చేశాడు.[33] (ఇదంతా) వారు నన్నే (అల్లాహ్‌నే) ఆరాధించాలని మరియు నాకు ఎవరినీ సాటిగా (భాగస్వాములుగా) కల్పించరాదని. మరియు దీని తరువాత కూడా ఎవరైనా సత్యతిరస్కారానికి పాల్పడితే అలాంటి వారు, వారే అవిధేయులు.

---

30. అంటే, ద'అవహ్ (తబ్లీగ్) చేయటం - ఇస్లాం వైపుకు ఆహ్వానించటం.

31. అతని ('స'అస) ఆహ్వానాన్ని స్వీకరించి అల్లాహ్ (సు.తా.) మరియు ఆయన ప్రవక్తలను విశ్వసించటం మరియు వారికి విధేయులవటం.

32. చూడండి, **13:40**.

33. చూడండి, **5:3**.

وَأَقِيمُوا الصَّلَوٰةَ وَءَاتُوا الزَّكَوٰةَ وَأَطِيعُوا الرَّسُولَ لَعَلَّكُمْ تُرْحَمُونَ ٥٦

56. మరియు మీరు కరుణించబడాలి అంటే నమా'జ్‌ను స్థాపించండి, విధిదానం ('జకాత్) ఇవ్వండి మరియు సందేశ హరునికి విధేయులై ఉండండి!

لَا تَحْسَبَنَّ الَّذِينَ كَفَرُوا مُعْجِزِينَ فِي الْأَرْضِ ۚ وَمَأْوَاهُمُ النَّارُ ۖ وَلَبِئْسَ الْمَصِيرُ ٥٧

57. సత్యతిరస్కారులు భూమిలో తప్పించు కుంటారని భావించవద్దు. వారి నివాసం నరకాగ్నియే! అది ఎంత అధ్వాన్నమైన గమ్యస్థానం.

يَا أَيُّهَا الَّذِينَ ءَامَنُوا لِيَسْتَأْذِنكُمُ الَّذِينَ مَلَكَتْ أَيْمَانُكُمْ وَالَّذِينَ لَمْ يَبْلُغُوا الْحُلُمَ مِنكُمْ ثَلَاثَ مَرَّاتٍ ۚ مِّن قَبْلِ صَلَوٰةِ الْفَجْرِ وَحِينَ تَضَعُونَ ثِيَابَكُم مِّنَ الظَّهِيرَةِ وَمِن بَعْدِ صَلَوٰةِ الْعِشَاءِ ۚ ثَلَاثُ عَوْرَاتٍ لَّكُمْ ۚ لَيْسَ عَلَيْكُمْ وَلَا عَلَيْهِمْ جُنَاحٌ بَعْدَهُنَّ ۚ طَوَّافُونَ عَلَيْكُم بَعْضُكُمْ عَلَىٰ بَعْضٍ ۚ كَذَٰلِكَ يُبَيِّنُ اللَّهُ لَكُمُ الْءَايَاتِ ۗ وَاللَّهُ عَلِيمٌ حَكِيمٌ ٥٨

58. ఓ విశ్వాసులారా! మీ బానిసలు మరియు యుక్తవయస్సుకు చేరని మీ పిల్లలు, మూడు సమయాలలో అనుమతి తీసుకొనే మీవద్దకు రావాలి. (అవి) ఉదయపు (ఫ'జ్ర్) నమా'జ్‌కు ముందు, మధ్యాహ్నం ("జుహ్ర్) తరువాత - మీరు మీ వస్త్రాలు విడిచి ఉన్నప్పుడు - మరియు రాత్రి ('ఇషా) నమా'జ్ తరువాత. ఈ మూడు, మీ కొరకు ఏకాంత (పరదా) సమయాలు. వీటి తరువాత వారు మరియు మీరు ఒకరి వద్దకు మరొకరు వచ్చి పోతూవుంటే, వారిపై గానీ, మీపై గానీ ఎలాంటి దోషం లేదు. ఈ విధంగా అల్లాహ్ మీకు తన ఆజ్ఞలను విశదీకరిస్తున్నాడు. అల్లాహ్ సర్వజ్ఞుడు, మహా వివేకవంతుడు.

وَإِذَا بَلَغَ الْأَطْفَالُ مِنكُمُ الْحُلُمَ فَلْيَسْتَأْذِنُوا كَمَا اسْتَأْذَنَ الَّذِينَ مِن قَبْلِهِمْ ۚ كَذَٰلِكَ يُبَيِّنُ اللَّهُ لَكُمْ ءَايَاتِهِ ۗ وَاللَّهُ عَلِيمٌ حَكِيمٌ ٥٩

59. మరియు మీ పిల్లలు యుక్త వయస్సుకు చేరుకున్నప్పుడు; వారికంటే పెద్దవారు(ముందు వారు) అనుమతి తీసుకున్నట్లు వారు కూడా అనుమతి తీసుకోవాలి. ఈ విధంగా అల్లాహ్ మీకు తన ఆజ్ఞలను విశదీకరిస్తున్నాడు. మరియు అల్లాహ్ సర్వజ్ఞుడు, మహా వివేకవంతుడు.

وَالْقَوَاعِدُ مِنَ النِّسَاءِ الَّٰتِي لَا يَرْجُونَ نِكَاحًا
فَلَيْسَ عَلَيْهِنَّ جُنَاحٌ أَنْ يَضَعْنَ ثِيَابَهُنَّ
غَيْرَ مُتَبَرِّجَٰتٍۭ بِزِينَةٍ ۖ وَأَنْ يَسْتَعْفِفْنَ
خَيْرٌ لَهُنَّ ۗ وَاللَّهُ سَمِيعٌ عَلِيمٌ ٦٠

60. మరియు ఋతుస్రావం ఆగిపోయి, వివాహ ఉత్సాహంలేని స్త్రీలు - తమ సౌందర్యం బయటపడకుండా ఉండేటట్లుగా - తమపై వస్త్రాలను (దుప్పట్లను) తీసివేస్తే, వారిపై దోషంలేదు. కాని వారు అట్లు చేయకుండా ఉండటవే వారికి ఉత్తమమైనది.[34] మరియు అల్లాహ్ సర్వం వినేవాడు, సర్వజ్ఞుడు.

لَيْسَ عَلَى الْأَعْمَىٰ حَرَجٌ وَلَا عَلَى الْأَعْرَجِ
حَرَجٌ وَلَا عَلَى الْمَرِيضِ حَرَجٌ وَلَا عَلَىٰ
أَنْفُسِكُمْ أَنْ تَأْكُلُوا مِنْ بُيُوتِكُمْ أَوْ
بُيُوتِ آبَائِكُمْ أَوْ بُيُوتِ أُمَّهَٰتِكُمْ أَوْ بُيُوتِ
إِخْوَٰنِكُمْ أَوْ بُيُوتِ أَخَوَٰتِكُمْ أَوْ بُيُوتِ
أَعْمَٰمِكُمْ أَوْ بُيُوتِ عَمَّٰتِكُمْ أَوْ بُيُوتِ
أَخْوَٰلِكُمْ أَوْ بُيُوتِ خَٰلَٰتِكُمْ أَوْ مَا مَلَكْتُمْ
مَفَاتِحَهُ أَوْ صَدِيقِكُمْ ۚ لَيْسَ عَلَيْكُمْ
جُنَاحٌ أَنْ تَأْكُلُوا جَمِيعًا أَوْ أَشْتَاتًا ۚ فَإِذَا
دَخَلْتُمْ بُيُوتًا فَسَلِّمُوا عَلَىٰ أَنْفُسِكُمْ
تَحِيَّةً مِنْ عِنْدِ اللَّهِ مُبَٰرَكَةً طَيِّبَةً ۚ
كَذَٰلِكَ يُبَيِّنُ اللَّهُ لَكُمُ الْآيَٰتِ لَعَلَّكُمْ
تَعْقِلُونَ ٦١

61. అంధుని మీద నిందలేదు మరియు కుంటివాని మీద నిందలేదు మరియు రోగిమీద నిందలేదు మరియు మీ మీద కూడా నిందలేదు: ఒకవేళ మీరు మీ ఇండ్లలో లేదా మీ తండ్రితాతల ఇండ్లలో లేదా మీ తల్లి నాయనమ్మల ఇండ్లలో లేదా మీ సోదరుల ఇండ్లలో లేదా మీ సోదరీమణుల ఇండ్లలో లేదా పినతండ్రుల (తండ్రిసోదరుల) ఇండ్లలో లేదా మీ మేనత్తల (తండ్రి సోదరీమణుల) ఇండ్లలో లేదా మీ మేనమామల (తల్లి సోదరుల) ఇండ్లలో లేదా మీ పిన్నమ్మల (తల్లిసోదరీమణుల) ఇండ్లలో లేదా మీ ఆధీనంలో తాళపుచెవులు ఉన్నవారి ఇండ్లలో లేదా మీ స్నేహితులఇండ్లలో తింటే! మీరు అందరితో కలిసి తిన్నా లేదా వేరుగా తిన్నా కూడా మీపై నిందలేదు. అయితే మీరు ఇండ్లలోనికి ప్రవేశించినపుడు, మీరు ఒకరికొకరు సలాం చేసుకోవాలి. ఇది అల్లాహ్ తరఫునుండి

---

34. చూడండి, 33:59.

నిర్ణయించబడిన దీవన, శుభప్రదమైనది వేలైనది. ఈ విధంగా అల్లాహ్ - మీరు అర్థం చేసుకుంటారని - తన ఆజ్ఞలను మీకు విశదీకరిస్తున్నాడు.

62. అల్లాహ్‌ను ఆయన ప్రవక్తను హృదయపూర్వకంగా విశ్వసించిన వారే నిజమైన విశ్వాసులు మరియు వారు ఏదైనా సామూహిక కార్యం నిమిత్తం అతనితో (దైవప్రవక్తతో) ఉన్నప్పుడు, అతని అనుమతి లేనిదే వెళ్ళిపోకూడదు. నిశ్చయంగా, ఎవరైతే నీతో (ఓ ము'హమ్మద్)! అనుమతి అడుగుతారో అలాంటివారే వాస్తవంగా! అల్లాహ్‌ను మరియు ఆయన ప్రవక్తను విశ్వసించిన వారు. కనుక వారు తమ ఏ పని కొరకైనా అనుమతి అడిగితే, వారిలో నీవు కోరిన వారికి అనుమతినివ్వు. మరియు వారిని క్షమించమని అల్లాహ్‌ను ప్రార్థించు. నిశ్చయంగా, అల్లాహ్ క్షమాశీలుడు, అపార కరుణాప్రదాత.

إِنَّمَا الْمُؤْمِنُونَ الَّذِينَ آمَنُوا بِاللَّهِ وَرَسُولِهِ وَإِذَا كَانُوا مَعَهُ عَلَىٰ أَمْرٍ جَامِعٍ لَّمْ يَذْهَبُوا حَتَّىٰ يَسْتَأْذِنُوهُ ۚ إِنَّ الَّذِينَ يَسْتَأْذِنُونَكَ أُولَٰئِكَ الَّذِينَ يُؤْمِنُونَ بِاللَّهِ وَرَسُولِهِ ۚ فَإِذَا اسْتَأْذَنُوكَ لِبَعْضِ شَأْنِهِمْ فَأْذَن لِّمَن شِئْتَ مِنْهُمْ وَاسْتَغْفِرْ لَهُمُ اللَّهَ ۚ إِنَّ اللَّهَ غَفُورٌ رَّحِيمٌ ﴿٦٢﴾

63. (ఓ విశ్వాసులారా!) సందేశహరుని పిలుపును మీరు, మీలో ఒకరినొకరు పిలుచుకునే పిలుపుగా భావించకండి. మీలో ఒకరి చాటున ఒకరు దాక్కుంటూ మెల్లగా జారిపోయేవారిని గురించి అల్లాహ్‌కు బాగా తెలుసు.[35] దైవప్రవక్త ఆజ్ఞను ఉల్లంఘించేవారు, తాము ఏదైనా ఆపదలో చిక్కుకుపోతారేమోననీ లేదా

لَّا تَجْعَلُوا دُعَاءَ الرَّسُولِ بَيْنَكُمْ كَدُعَاءِ بَعْضِكُم بَعْضًا ۚ قَدْ يَعْلَمُ اللَّهُ الَّذِينَ يَتَسَلَّلُونَ مِنكُمْ لِوَاذًا ۚ فَلْيَحْذَرِ الَّذِينَ يُخَالِفُونَ عَنْ أَمْرِهِ أَن تُصِيبَهُمْ فِتْنَةٌ أَوْ يُصِيبَهُمْ عَذَابٌ أَلِيمٌ ﴿٦٣﴾

---

35. మునాఫిఖులు దైవప్రవక్తతో సమాలోచనలు జరిగేటప్పుడు మెల్లగా జారుకునేవారు.

***

బాధాకరమైన శిక్షకు గురిచేయ బడతారేమోనని భయపడాలి.

أَلَآ إِنَّ لِلَّهِ مَا فِى ٱلسَّمَٰوَٰتِ وَٱلْأَرْضِ ۖ قَدْ يَعْلَمُ مَآ أَنتُمْ عَلَيْهِ وَيَوْمَ يُرْجَعُونَ إِلَيْهِ فَيُنَبِّئُهُم بِمَا عَمِلُوا۟ ۗ وَٱللَّهُ بِكُلِّ شَىْءٍ عَلِيمٌۢ ﴿٦٤﴾

64. వినండి! నిశ్చయంగా, ఆకాశాలలో మరియు భూమిలో నున్న సమస్తమూ అల్లాహ్‌దే! మీ స్థితి ఆయనకు బాగా తెలుసు మరియు అందరూ ఆయన వద్దకు మరలింపబడిన రోజు, వారు చేసివచ్చిన కర్మలన్నీ ఆయన వారికి తెలియజేస్తాడు. మరియు అల్లాహ్‌కు ప్రతిదానిని గురించి పూర్తి జ్ఞానముంది.(**7/8**)

*****

25. సూరహ్ అల్-ఫుర్ఖాన్

سورة الفرقان

అల్-ఫుర్ఖాన్: గీటురాయి, ప్రమాణం. ఈ సూరహ్ పేరు మొదటి ఆయత్ నుండి తీసుకోబడింది. ఇది దైవప్రవక్త ('స'అస) ధర్మప్రచారం ఆరంభించిన 5-6 సంవత్సరాల తరువాత మక్కాలో అవతరింపజేయబడింది. ఇందులో 77 ఆయతులు ఉన్నాయి. ప్రతి ప్రవక్త మానవుడే (ఆయత్ 20). అల్-ఫుర్ఖాన్ అంటే సత్యాసత్యాలను వేరుచేసే గీటురాయి లేక ప్రమాణం, అంటే ఈ ఖుర్ఆన్. ఇది సత్యాసత్యాలను, న్యాయ అన్యాయాలను, ఏక బహు దైవారాధనలను విశదీకరిస్తుంది.

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ ○

అనంత కరుణామయుడు అపార కరుణాప్రదాత అయిన అల్లాహ్ పేరుతో

تَبٰرَكَ الَّذِيْ نَزَّلَ الْفُرْقَانَ عَلٰى عَبْدِهٖ لِيَكُوْنَ لِلْعٰلَمِيْنَ نَذِيْرًا ۙ﴿١﴾

1. * సర్వలోకాలకు హెచ్చరిక చేసేదిగా, ఈ గీటురాయిని (ఫుర్ఖాన్‌ను) తన దాసునిపై క్రమక్రమంగా అవతరింపజేసిన ఆయన (అల్లాహ్) ఎంతో శుభదాయకుడు.[1]

الَّذِيْ لَهٗ مُلْكُ السَّمٰوٰتِ وَالْاَرْضِ وَلَمْ يَتَّخِذْ وَلَدًا وَّلَمْ يَكُنْ لَّهٗ شَرِيْكٌ فِي الْمُلْكِ وَخَلَقَ كُلَّ شَيْءٍ فَقَدَّرَهٗ تَقْدِيْرًا ﴿٢﴾

2. భూమ్యాకాశాల విశ్వసామ్రాజ్యాధిపత్యం ఆయనకే చెందుతుంది. ఆయన ఎవ్వరినీ సంతానంగా చేసుకోలేదు.[2] విశ్వ సామ్రాజ్యాధిపత్యంలో ఆయనకు భాగస్వాము లెవ్వరూ లేరు. మరియు ఆయన ప్రతి దానిని సృష్టించి, దానికొక విధిని నిర్ణయించాడు.[3]

---

1. దీనితో తెలిసేదేమిటంటే ఈ ఖుర్ఆన్ - ఏదైతే దైవప్రవక్త ము'హమ్మద్ ('స'అస)పై అవతరింప జేయబడిందో - సర్వలోకాల వారికి, అంటే మానవుల కొరకు మరియు జిన్నాతుల కొరకు గూడా మార్గ దర్శినిగా అవతరింపజేయబడింది. కావున ము'హమ్మద్ ('స'అస) వారందరికీ సందేశహరుడు. అతను వారందరి కొరకు మార్గదర్శకునిగా పంపబడ్డారు. చూడండి 7:158. దైవప్రవక్త ('స'అస) ప్రవచనం: "నేను ఎఱ్ర నల్ల అందరివైపుకూ సందేశహరునిగా పంపబడ్డాను కాని పూర్వపు ప్రవక్తలు ('అలైహిమ్ స.) ఒక్క జాతివారి వైపుకు మాత్రమే పంపబడేవారు." ('స'హీ'హ్ బు'ఖారీ).
2. చూడండి, 17:111.
3. చూడండి, 87:3. అల్లాహ్ (సు.తా.) ప్రతిదాని విధిని, అంటే దాని జీవన విధానం మరియు దాని మరణం, మొదలైనవి అన్నీ మొదటనే వ్రాసిపెట్టి ఉన్నాడు. ఎందుకంటే ఆయనకు గడిచిపోయింది మరియు ముందు జరుగనున్నది అంతా తెలుసు.

وَاتَّخَذُوا مِن دُونِهِ آلِهَةً لَّا يَخْلُقُونَ شَيْئًا وَهُمْ
يُخْلَقُونَ وَلَا يَمْلِكُونَ لِأَنفُسِهِمْ ضَرًّا وَلَا نَفْعًا
وَلَا يَمْلِكُونَ مَوْتًا وَلَا حَيَاةً وَلَا نُشُورًا ۝٣

3. అయినా వారు ఆయనకు బదులుగా, ఏమీ సృష్టించలేని మరియు తామే సృష్టింపబడిన వారిని ఆరాధ్యదైవాలుగా చేసుకున్నారు. మరియు వారు తమకుతాము ఎట్టి నష్టం గానీ, లాభం గానీ చేసుకోజాలరు. మరియు వారికి మరణం మీద గానీ, జీవితం మీద గానీ మరియు పునరుత్థానదినంమీద గానీ, ఎలాంటి అధికారం లేదు.

وَقَالَ الَّذِينَ كَفَرُوا إِنْ هَٰذَا إِلَّا إِفْكٌ
افْتَرَاهُ وَأَعَانَهُ عَلَيْهِ قَوْمٌ آخَرُونَ ۖ فَقَدْ
جَاءُوا ظُلْمًا وَزُورًا ۝٤

4. మరియు సత్యతిరస్కారులు ఇలా అంటారు: "ఇది (ఈ ఖుర్ఆన్) కేవలం ఒక బూటక కల్పన; దీనిని ఇతనే కల్పించాడు. మరియు ఇతర జాతి వారు కొందరు, ఇతనికి ఈ పనిలో సహాయపడ్డారు.[4] కాని వాస్తవానికి వారు అన్యాయానికి మరియు అబద్ధానికి పూనుకున్నారు."

وَقَالُوا أَسَاطِيرُ الْأَوَّلِينَ اكْتَتَبَهَا فَهِيَ تُمْلَىٰ
عَلَيْهِ بُكْرَةً وَأَصِيلًا ۝٥

5. మరియు వారింకా ఇలా అంటారు: "ఇవి పూర్వీకుల గాథలు, వాటిని ఇతను వ్రాసుకున్నాడు, ఇవి ఇతనికి ఉదయం మరియు సాయంత్రం చెప్పి వ్రాయించ బడుతున్నాయి."[5]

قُلْ أَنزَلَهُ الَّذِي يَعْلَمُ السِّرَّ فِي السَّمَاوَاتِ
وَالْأَرْضِ ۚ إِنَّهُ كَانَ غَفُورًا رَّحِيمًا ۝٦

6. వారితో ఇలా అను: "దీనిని (ఈ ఖుర్ఆన్‌ను) భూమ్యాకాశాల రహస్యాలు తెలిసినవాడు అవతరింపజేశాడు. నిశ్చయంగా ఆయన క్షమాశీలుడు, అపార కరుణాప్రదాత."

---

4. చూడండి, 16:103. దైవప్రవక్త ('స'అస) ఈ గ్రంథాన్ని, అబూ ఫకీహ్ యసార్, 'అదాస్ మరియు జబర్ మొదలైన యూద విద్వాంసుల నుండి నేర్చుకున్నారని సత్యతిరస్కారులు ఆరోపించారు.

5. సత్యతిరస్కారుల నుండి.

7. మరియు వారిలా అంటారు: "ఇతను ఎటువంటి సందేశహరుడు, (సాధారణ వ్యక్తివలే) ఇతనూ అన్నం తింటున్నాడు మరియు వీధులలో తిరుగుతున్నాడు? (ఇతను వాస్తవంగానే దైవప్రవక్త అయితే) ఇతనికి తోడుగా హెచ్చరికచేసేవాడిగా, ఒక దేవదూత ఎందుకు అవతరింపజేయబడలేదు?[6]

وَقَالُوْا مَالِ هٰذَا الرَّسُوْلِ يَاْكُلُ الطَّعَامَ وَيَمْشِىْ فِى الْاَسْوَاقِؕ لَوْلَاۤ اُنْزِلَ اِلَيْهِ مَلَكٌ فَيَكُوْنَ مَعَهٗ نَذِيْرًاۙ ۝٧

8. "లేదా ఇతనికొక నిధి ఎందుకు ఇవ్వబడలేదు? లేదా ఇతనికొక తోట ఎందుకు ఇవ్వబడలేదు? ఇతను దానినుండి తినటానికి!" ఆ దుర్మార్గులు ఇంకా ఇలా అంటారు: "మీరు కేవలం ఒక మంత్రజాలానికి గురిఅయిన మానవుణ్ణి అనుసరిస్తున్నారు."

اَوْ يُلْقٰۤى اِلَيْهِ كَنْزٌ اَوْ تَكُوْنُ لَهٗ جَنَّةٌ يَّاْكُلُ مِنْهَاؕ وَقَالَ الظّٰلِمُوْنَ اِنْ تَتَّبِعُوْنَ اِلَّا رَجُلًا مَّسْحُوْرًا ۝٨

9. (ఓ ప్రవక్తా!) చూడు వారు నిన్ను గురించి ఎటువంటి ఉదాహరణలు ఇస్తున్నారు! వారు మార్గభ్రష్టులై పోయారు, వారు ఋజుమార్గం పొందజాలరు.

اُنْظُرْ كَيْفَ ضَرَبُوْا لَكَ الْاَمْثَالَ فَضَلُّوْا فَلَا يَسْتَطِيْعُوْنَ سَبِيْلًا ۝٩ ع

10. ఆ శుభదాయకుడు కోరితే, నీకు వాటి కంటే, ఉత్తమమైన వాటిని ప్రసాదించగలడు - స్వర్గవనాలు - వాటిక్రింద సెలయేళ్ళు ప్రవహిస్తూఉంటాయి మరియు అక్కడ నీ కొరకు పెద్దకోటలు కూడా ఉంటాయి.

تَبٰرَكَ الَّذِىْۤ اِنْ شَآءَ جَعَلَ لَكَ خَيْرًا مِّنْ ذٰلِكَ جَنّٰتٍ تَجْرِىْ مِنْ تَحْتِهَا الْاَنْهٰرُۙ وَيَجْعَلْ لَّكَ قُصُوْرًا ۝١٠

---

6. సత్యతిరస్కారులు మొదట ఖుర్ఆన్‌ను అసత్యమని తిరస్కరించారు. దానిని పూర్వీకుల కట్టుకథ అన్నారు. ఆ తరువాత దైవప్రవక్త ('స'అస)ను ఒక సాధారణ వ్యక్తి ఎలా దైవప్రవక్త కాగలడు. ఇతడు ఒక మాంత్రికుడు లేదా మంత్రజాలానికి గురి అయినవాడు లేదా ఇతరుల నుండి పూర్వ గాథలను నేర్చుకొని మాకు వినిపిస్తున్నాడు, అన్నారు. వాస్తవమేమిటంటే అతను ('స'అస) నిరక్షరాస్యుడు మరియు ఆయన చెప్పే గాథలు పూర్వ గ్రంథ ప్రజల గాథల కంటే భిన్నంగా ఉన్నాయి. ఎందుకంటే వారి గాథలు, పూర్వ ప్రవక్తలు తెచ్చిన నిజ గ్రంథాల నుండి గాక తరువాత తరాలవారు వ్రాసిపెట్టినవి. వారు తమ గ్రంథాలలో ఎన్నో మార్పులు తెచ్చారు. ఖుర్ఆన్ అయితే అల్లాహ్ తరఫు నుండి వచ్చింది మరియు 1400ల సంవత్సరాలలో దానిలో ఒక్క అక్షరపు మార్పు కూడా రాలేదు. ఈ విషయాన్ని సత్యతిరస్కారులు కూడా ధృవీకరిస్తునారు.

بَلْ كَذَّبُوا بِالسَّاعَةِ وَأَعْتَدْنَا لِمَنْ كَذَّبَ بِالسَّاعَةِ سَعِيرًا ﴿١١﴾

11. వాస్తవానికి వారు ఆ అంతిమ ఘడియను అబద్ధమని తిరస్కరించారు. మరియు ఆ అంతిమ ఘడియను అబద్ధమని తిరస్కరించే వారి కొరకు మేము జ్వలించే నరకాగ్నిని సిద్ధపరచి ఉంచాము.

إِذَا رَأَتْهُمْ مِنْ مَكَانٍ بَعِيدٍ سَمِعُوا لَهَا تَغَيُّظًا وَزَفِيرًا ﴿١٢﴾

12. అది, దూరం నుండి వారిని చూసినప్పుడు వారు దాని ఆవేశ ధ్వనులను మరియు దాని బుసను వింటారు.[7]

وَإِذَا أُلْقُوا مِنْهَا مَكَانًا ضَيِّقًا مُقَرَّنِينَ دَعَوْا هُنَالِكَ ثُبُورًا ﴿١٣﴾

13. మరియు దానిలోని ఒక ఇరుకైన స్థలంలో, వారు బంధింపబడి, త్రోయబడినప్పుడు వారక్కడ తమ చావును పిలువడం ప్రారంభిస్తారు.[8]

لَا تَدْعُوا الْيَوْمَ ثُبُورًا وَاحِدًا وَادْعُوا ثُبُورًا كَثِيرًا ﴿١٤﴾

14. (వారితో అనబడుతుంది): "ఈ రోజు మీరు ఒక్క చావును పిలువకండి, ఎన్నో చావులకొరకు అరవండి!"

قُلْ أَذَٰلِكَ خَيْرٌ أَمْ جَنَّةُ الْخُلْدِ الَّتِي وُعِدَ الْمُتَّقُونَ ۚ كَانَتْ لَهُمْ جَزَاءً وَمَصِيرًا ﴿١٥﴾

15. వారితో అను: "ఏమీ? ఇది మంచిదా, లేక దైవభీతి గలవారికి వాగ్దానం చేయబడిన శాశ్వతమైన స్వర్గమా? అదే (దైవభీతి గల) వారి ప్రతిఫలం మరియు గమ్యస్థానం.

لَهُمْ فِيهَا مَا يَشَاءُونَ خَالِدِينَ ۚ كَانَ عَلَىٰ رَبِّكَ وَعْدًا مَسْئُولًا ﴿١٦﴾

16. అందులో వారికి వారు కోరింది లభిస్తుంది. వారందు శాశ్వతంగా వుంటారు. ఇది నీ ప్రభువు కర్తవ్యంతో పూర్తిచేయవలసిన వాగ్దానం.

وَيَوْمَ يَحْشُرُهُمْ وَمَا يَعْبُدُونَ مِنْ دُونِ اللَّهِ فَيَقُولُ أَأَنْتُمْ أَضْلَلْتُمْ عِبَادِي هَٰؤُلَاءِ أَمْ هُمْ ضَلُّوا السَّبِيلَ ﴿١٧﴾

17. మరియు ఆయన (అల్లాహ్) వారిని (సత్యతిరస్కారులను) మరియు అల్లాహ్‌కు బదులుగా వారు ఆరాధించే వారిని, అందరినీ, ఆ రోజు సమావేశపరచి వారితో ఇలా అంటాడు:

---

7. చూడండి, 67:7 8.

8. చూడండి, 14:49.

"ఏమీ? మీరేనా నా దాసులను మార్గం తప్పించిన వారు? లేక స్వయంగా వారే మార్గభ్రష్టులయ్యారా?"

قَالُوا سُبْحَانَكَ مَا كَانَ يَنبَغِي لَنَا أَن نَّتَّخِذَ
مِن دُونِكَ مِنْ أَوْلِيَاءَ وَلَٰكِن مَّتَّعْتَهُمْ
وَآبَاءَهُمْ حَتَّىٰ نَسُوا الذِّكْرَ وَكَانُوا قَوْمًا
بُورًا ﴿١٨﴾

18. వారంటారు: "ఓ మా ప్రభూ! నీవు సర్వలోపాలకు అతీతుడవు! మేము నిన్ను వదలి ఇతరులను మా సంరక్షకులుగా చేసు కోవటం మాకు తగినది కాదు, కాని నీవు వారికి మరియు వారి తండ్రితాతలకు చాలా సుఖసంతోషాలను ప్రసాదించావు, చివరకు వారు నీ బోధననే మరచిపోయి నాశనానికి గురిఅయిన వారయ్యారు."

فَقَدْ كَذَّبُوكُم بِمَا تَقُولُونَ فَمَا تَسْتَطِيعُونَ
صَرْفًا وَلَا نَصْرًا ۚ وَمَن يَظْلِم مِّنكُمْ نُذِقْهُ
عَذَابًا كَبِيرًا ﴿١٩﴾

19. (అప్పుడు అల్లాహ్ అంటాడు): "కాని ఇప్పుడైతే వారు, మీ మాటలను అసత్యాలని తిరస్కరిస్తున్నారు. ఇక మీరు మీ శిక్షనుండి తప్పించుకోలేరు మరియు ఎలాంటి సహాయమూ పొందలేరు. మరియు మీలో దుర్మార్గానికి పాల్పడిన వానికి మేము ఘోర శిక్ష రుచిచూపుతాము!"

وَمَا أَرْسَلْنَا قَبْلَكَ مِنَ الْمُرْسَلِينَ إِلَّا إِنَّهُمْ
لَيَأْكُلُونَ الطَّعَامَ وَيَمْشُونَ فِي الْأَسْوَاقِ ۗ
وَجَعَلْنَا بَعْضَكُمْ لِبَعْضٍ فِتْنَةً
أَتَصْبِرُونَ ۗ وَكَانَ رَبُّكَ بَصِيرًا ﴿٢٠﴾

20. మరియు (ఓ ము'హమ్మద్!) మేము నీకు పూర్వం పంపిన సందేశహరులు అందరూ నిశ్చయంగా, ఆహారం తినేవారే, వీధులలో సంచరించేవారే. మరియు మేము మిమ్మల్ని ఒకరిని మరొకరి కొరకు పరీక్షా సాధనాలుగా చేశాము; ఏమీ? మీరు[9] సహనం వహిస్తారా? మరియు వాస్తవానికి, నీ ప్రభువు సర్వం చూసేవాడు.[10]

---

9. మీరు అంటే విశ్వాసులు.

10. చూడండి, **6:124**.